18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 19 మార్చి 2025 | పేజీలు 15

# క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత జట్టు విజయకేతనం



## విజయవాడలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు

**టగ్ ఆఫ్ వార్ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**

**మహిళా విభాగంతో, పురుషులతో జరిగిన పోటీల్లో కూడా గెలుపు**

**చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్ ) :** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత జట్టు విజయకేతనం ఎగురవేసింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించారు. బడ్జెట్ సమావేశాల అనంతరం ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా టగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించారు. హెూంమంత్రి వర్సెస్ గిరిజన శాఖ మంత్రి బృందం మధ్య పోటీ జరిగింది. టగ్ ఆఫ్ వార్ పోటీలో గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి బృందం విజయం సాధించింది. ఈ బృందంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నారు. ఆ తర్వాత పురుషుల జట్టు మహిళల జట్టు మధ్య పోటీ జరిగింది. రఘురామకృష్ణం రాజు వర్సెస్ మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యే ల బృందం మధ్య టగ్ ఆఫ్ వార్ పోటీ

మిగతా 3లో




# విద్యుత్ శాఖలో వైసీపీ హవా

**అప్పటి మహిళా మంత్రి అండతో అవినీతి దందా చెలాయించిన అధికారికే పగ్గాలు...**

**కూటమి ప్రభుత్వంలో ఎస్(ఈ)సి అధికారిని తప్పించిన దైన్యం...**

**సంవత్సరం దాటిపోయినా అధికారి అవినీతిపై నోరు మెదపని ఉన్నతాధికారులు**

**తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో ఏం జరుగుతోంది..?**

**వైసీపీకి చెందినవారు ఎవరైనా కావచ్చు.. ఏ స్థాయిలో కూడా వారికి కూటమి ప్రభుత్వం ద్వారా సహకారం అందించకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు ఇక్కడ పెడచెవిన పెట్టారు. వైసీపీ సానుభూతి అధికారిగా పేరుపొంది.. అప్పటి స్థానిక మహిళా మంత్రి అనుయాయునిగా పత్రికలకెక్కిన ఈ అధికారి కి అనంతపురం విద్యుత్ శాఖ ఉన్నత బాధ్యతలు అప్పగించడంలో చక్రం తిప్పిన వారి వ్యవహారాన్ని.. ఈ అధికారి గతంలో చేసిన అవినీతి అక్రమాలను మరోసారి పాఠకుల ముందుకు తీసుకొస్తుంది.. నేటి దినపత్రిక సూర్య.**

**సహజంగా ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటే వారిపై ఉన్నతాధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకుంటారు. అయితే విద్యుత్ శాఖలో మాత్రం తద్విరుద్ధంగా ఎంత అవినీతి చేస్తే అంత అందలం అన్న చందంగా వ్యవహారం నడుస్తోంది. ఔను.. మీరు చదువుతున్నది ముమ్మాటికి నిజమే. అసలు విషయానికొస్తే...**

**అనంతపురం మేజర్ న్యూస్ :** 2023లో కళ్యాణదుర్గంలో ఈఈగా పనిచేసిన ఆ అధికారికి అప్పటి స్థానిక మహిళా మంత్రి అన్ని విధాలుగా అండగా నిలిచారు. అంతకుముందు అవినీతి ఆరోపణలు ఎదుర్కొని చిత్తూరు జిల్లాకు బదిలీ అయిన ఆయనను పట్టు పట్టి మరి కళ్యాణదుర్గంకు తెచ్చుకున్నారు. ఇక అప్పటి మంత్రి అండదండలతో ఆ అధికారి అవినీతి అక్రమాల్లో చెలరేగిపోయారు. ప్రధాన పత్రికల్లో ఈ అధికారి అవినీతి అక్రమాలపై అనేక కథనాలు వచ్చాయి. అయినా ఆయన హవా తగ్గలేదు.

**విద్యుత్ శాఖలో ఇప్పటికీ వైసీపీ హవా.. కూటమి ప్రభుత్వంలో ఎస్ (ఈ)సి అధికారిని తప్పించిన దైన్యం..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయినప్పటికీ విద్యుత్ శాఖలో మాత్రం వైసీపీ హవానే కొనసాగుతోంది.

మిగతా 3లో



## ఇసుకను వినియోగదారులకి అందుబాటులో ఉంచుతాం..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో ఉచిత ఇసుక అమలపై డిఎల్ఎస్సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకి నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలని అందుకు పూర్తి బాధ్యత మైనింగ్ శాఖ అధికారులు వహించాలని పేర్కొన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత

మిగతా 2లో



## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నేడు గజవాహనం

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (బుధవారం రాత్రి) శ్రీవారు గజ (ఐరావతం) వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దచ్చనివ్వనున్నారు. ఉదయం తిరువీదుల్లో మంటపోత్సవం నిర్వహిస్తారు. రాత్రి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ గావించి గజవాహనంపై తిరువీధుల్లో ఉత్సవ ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పబ్బిశెట్టి చిన్నయ్య, విశాలాక్షమ్మ ,నరిసేపల్లి మురలీధర్, వనజ కుమారి, పబ్బిశెట్టి వెంకట రామయ్య శెట్టి, లక్ష్మీనరసిం హప్పశెట్టి, రంగ నాయకులు వారి సోదరులు ఊభయదారులుగా వ్యవహరిస్తారు.

## ఈ జ్ఞాపకాన్ని ఎప్పటికీ మర్చిపోలేను



**ఇంత మంది గొప్ప వ్యక్తుల మధ్య ఫోటో దిగడం గర్వంగా ఉంది**

**తొలిసారి ఎమ్మెల్యే అయిన నాకు ఇది కొత్త అనుభూతినిచ్చింది**

**అసెంబ్లీ ప్రాంగణంలో ఫోటో షూట్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తనకు మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సన్నివేశం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు శాసనమం డలి, శాసనసభ స్పీకర్లతో కలిసి ఎమ్మెల్యేలు ఫోటోలు జరిగింది. ఈ ఫోటో తన రాజకీయ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు, సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకుడిగా కోట్లాదిమంది అభిమానం చొరగన్న మంత్రి నారా లోకేష్‌తో పా టు ఇంకా ఎంతో మంది సీనియర్లు, దిగ్గజాల మధ్య నేను ఎమ్మెల్యేగా ఉండటం గర్వంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా ఎన్డీఏ కూటమి చరిత్రలో నిలిచిపోయే విధంగా 164 మంది ఎమ్మెల్యేలు గెలవడం అందులో నేను కూడా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లాలోని పోలీసు అధికారులకు "సైబర్, ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ " పై వర్క్ షాప్**

**సైబర్ నేరాల శోధనలో పాటించాల్సిన మెళకువలపై సుశిక్షితుడైన సైబర్ ఎక్స్పర్ట్ చే అవగాహన**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసు అధికారులకు "సైబర్,ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ " పై వర్క్ షాప్ నిర్వహించారు. హైదరాబాద్ నుండీ వచ్చిన సైబర్ ఎక్స్పర్ట్ రామాంజినేయులచే సైబర్ నేరాల శోధనలో పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సంఖ్యలో జరుగుతున్న సైబర్ మోసాలు అరికట్టేందుకు, కేసులు సులభతరంగా ఛేదించేందుకు సాంకేతిక నైపుణ్యంతోపాటు శోధన

మిగతా 2లో

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో అతీంద్రియ ధ్యానంపై విదేశీ బృందం శిక్షణ




అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం 3వ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో జేక్ ఫోరం బృంద సభ్యులు ప్రదీప్ కుమార్ (ఇండియా),అన్నే మెక్కొల్మ్ (యు.ఎస్.ఎ), సుసాన్ పావెల్కా (యు.ఎస్.ఎ), లిండా ప్రెస్టన్ (యు.ఎస్.ఎ), సారా బెన్స్ (యూకే), పెర్ల్ ల్యాండ్స్‌ఫెల్ట్ (డెన్మార్క్), డొమినిక్ ల్యాండ్స్‌ఫెల్ట్ (డెన్మార్క్) నుండి వచ్చి గత నాలుగు రోజులుగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్రాన్సెండెంటల్ మెడిటేషన్(అతీంద్రియ ధ్యానం)పై శిక్షణ ఇచ్చారు. ఈ ప్రోగ్రాంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు,సి.కరుణాకర్ బాబు, ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. ట్రాన్సెండెంటల్ మెడిటేషన్ అనేది మహర్షి మహేష్ యోగిచే అభివృద్ధి చేయబడిన నిశ్శబ్ద ధ్యానం యొక్క ఒక రూపం అని వారు తెలిపారు. టీఎం టెక్నిక్‌లో మంత్రం లేదా శబ్దం యొక్క నిశ్శబ్ద పునరావృతం ఉంటుంది. రోజుకు రెండుసార్లు 15-20 నిమిషాలు సాధన చేయబడుతుందని చెప్పారు. టీఎం సాధన చేయడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం లభించి స్వీయ-అభివృద్ధి, స్పృహ యొక్క ఉన్నత స్థితిని ప్రోత్సహించే మత రహిత పద్ధతి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్నీ తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు ఒత్తిడిని అధిగమించే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినందుకు పాఠశాల యజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం వెంకటాంపల్లి కెనరా బ్యాంకు భవనము రిన్నోవేషన్ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ పాండురంగ మిత్యంతయ్య, అనంతపురం రీజనల్ మేనేజర్ లారెన్స్,డీఎం యాదయ్య, వెంకటాంపల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కెనరా బ్యాంక్ జిఎం ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఖాతాదారులందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంక్ ఖాతాదారులను వారు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు సుధీర్ కుమార్, మాధవిలత, సిబ్బంది నాగేంద్ర గుప్తా, శ్రీలక్ష్మీ, గౌసియా బేగం,హరినాథ్, నరసింహ, బిజినెస్ కరస్పాండెంట్స్ రామ్మోహన్ రెడ్డి, షామీర్, పార్థసారథి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో రోల్ ఆఫ్ జియో సైన్సెస్ ఇన్ ప్రజెంట్ అండ్ ఫ్యూచర్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జియాలజీ విభాగం, మైనింగ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రాయలసీమ చాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రోల్ ఆఫ్ జియో సైన్సెస్ ఇన్ ప్రజెంట్ అండ్ ఫ్యూచర్ అనే అంశం పై మంగళవారం కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ సిమెంట్ జనరల్ మేనేజర్ సుధాకర్, జై జ్యోతి సిమెంట్స్ జనరల్ మేనేజర్ వసుదేవన్, సాయి జియో సర్వీసెస్ కన్సల్టెన్సీ అధిపతి డాక్టర్ జి ఈశ్వర్ రెడ్డి, రిమోట్ సెన్సింగ్ నందు ప్రతిభావంతులు అయిన ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్, జియాలజీ విభాగాధిపతి డాక్టర్ పి. పద్మశ్రీ మాట్లాడుతూ.. కళాశాల స్థాయిలో స్టూడెంట్ చాప్టర్ నిర్వహించడం ఇదే ప్రథమం అని, ఇది చాలా హర్షనీయమైన విషయమని పేర్కొన్నారు. మైనింగ్లో ఏఐ యొక్క ప్రమేయము, మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సర్వీస్ లు గురించి ముఖ్య అతిథులు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మెంబర్షిప్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల జియాలజీ అధ్యాపకులు డాక్టర్ కె నాగలక్ష్మి, డాక్టర్ బి లక్ష్మీదేవమ్మ, శ్రీరాములు, సి.లక్ష్మీనారా యణ, జయలక్ష్మి, కళాశాల యూజీ, పీజీ విద్యార్థులు, కళాశాల కోఆర్డినేటర్స్ జితేంద్ర పాల్గొన్నారు.

## ఇసుకను వినియోగదారులకి అందుబాటులో ఉంచుతాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉపయోగం లేదా సమూహ పనుల కోసం వినియోగదారులు ఇసుకను తీసుకొని వచ్చును. వివిధ దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు అదే రోజు రిజాండర్ సమర్పించాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఇసుక డంపింగ్ యార్డులు క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆర్డిఓ లను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్డీవోల పర్యవేక్షణలో ఇసుకపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు నివేదికలు, జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఇసుక డంపింగ్ యార్డ్ ల నందు కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.కెమెరాలను పర్యవేక్షించడానికి ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిని నియమించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్, బ్యానర్, జీపీఎస్ లేకుండా ఇసుకను రవాణా చేసే ఏ వాహనం నైనా బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అంజన్నకు ప్రత్యేక పూజలు



డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం నుంచి ఆకుపూజ, కుంకుమార్చన, పుష్పాలంకరణ, మహానివేదన, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## గాలులకు నేలకొరిగిన బీర పంట

**- రూ.1.30 లక్షలు పంట నష్టం - ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి - రైతు విజయ్ నాయక్**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఆరుగాలం కష్టపడి లక్షలాది రూపాయలు వెచ్చించి బీరపంటా సాగు చేస్తే కోతకు వచ్చే సమయంలో మంగళవారం ఉదయం సుడిగాలి (ఈదురుగాలి) వచ్చి వీచిన గాలులకు బీర కట్టెన పందిర్లు దాదాపు ఎకరాకి పైగా బీరపంట నేలకొరగాయి. ఈ సంఘటన మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామానికి చెందిన రైతు విజయ్ కుమార్ తోటలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి బీర పంట సాగు చేస్తే కోత దశకు వచ్చే సమయంలో మంగళవారం విసిన గాలులకు దాదాపు ఎకరా పైగా బీర పంట నేలకొరవడంతో దాదాపు రూ.1.30లక్షల పంట నష్టం వాటిలిందని రైతు వాపోయారు ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపోయినందుకు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆర్మీ మల్లన్న

**దేశ సేవతో పాటు ప్రజాసేవలో ముందుంటున్న మల్లన్న**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర చలివేంద్రంను ఆర్మీ మల్లన్న మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ వేసవి కాలంలో భగభగ మండే ఎండలతో ప్రజలందరు నీటి కోసం ఎంతో అల్లాడిపోతుంటారు. ఈ వేసవి కాలంలో నీరు ఎంతో అవసరం ప్రభుత్వ ఆసుపత్రి కి చుట్టుపక్కల నుండి గ్రామ ప్రజలు ఎంతో మంది ఈ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తుంటారు. ఈ ఎండవేడికి ప్రజలు ఒక ముద్ద అన్నం కన్నా ఒక గ్లాసు నీరు ఎంతో మేలు పల్లె ప్రజల గురించి ఆలోచించి తన సొంత డబ్బులతో ఒక చిన్న చలివేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడంతో ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని ఈ వేసవి కాలంలో ఈ ఆర్మీ మల్లన్న లాగా ప్రతి ఒక్కరూ సేవ భావంతో అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఇప్పటి కాలంలో ఇలాంటి మంచి పనులు ఎంతో స్ఫూర్తిదాయకం అని ప్రజలు చెబుతున్నారు. ఆర్మీలో రక్షణ చేస్తున్న మల్లన్న ప్రత్యక్షంగా ప్రజాసేవ చేయడంలోనూ ముందుకు రావడం పై ప్రజలు ఆనంద వ్యక్తపరిచారు.

## సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎంతో ముఖ్యమన్నారు.కేసు ఛేదనలో ప్రతీ అంశాన్ని కీలకంగా తీసుకోవాలని.. నైపుణ్యం అనేది నిరంతర ప్రక్రియ ద్వారా లభిస్తుందన్నారు. నేరాల తీరు మారుతున్నాయని... ప్రతీ నేరం, సైబర్‌క్రైం సాంకేతికతతో ముడిపడి ఉందన్నారు. ఈ నేరాలను ఛేదించేందుకు ప్రత్యేకమైన శిక్షణ, వృత్తి నైపుణ్యం అవసరమన్నారు. దీనిని మెరుగుపరుచుకుంటే సైబర్ నేరాలు ఛేదించవచ్చన్నారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ముున్ముందు పోలీసు శాఖకు సవాల్‌గా నిలిచే సైబర్ నేరాలు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ సూచించారు. ఈసమావేశంలో పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో లీగల్ అండ్ మెట్రాలజీ దాడులు

**- రెండు దుకాణాలకు అపరాధ రుసుం విధింపు**



పామిడి, మేజర్ న్యూస్: పట్టణం లోని కిరాణాషాపులు, ఎలక్ట్రికల్ షాపులపై లీగల్ అండ్ మెట్రాలజీ సీఐ వైజీ శంకర్ మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బీసీసీ రోడ్డులోని గణపతి కిరాణాషాపులో తినుబండారాలుపై సరైన తేదీలు, ధరలు లేకపోవడంతో రూ.15వేలు అపరాధ రుసుం విధించారు. అలాగే ఎలక్ట్రికల్ షాపులో తయారీ కంపెనీ వివరాలు సక్రమంగా లేకపోవడంతో రూ.20వేలు అపరాధ రుసుం విధించినట్లు సీఐ శంకర్ తెలిపారు. తూకాలు, కొలతలు, నిర్ణీత ధరలు, తయారీ వివరాలు సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ప్రయాణంలో ట్రాఫిక్ రూల్స్ పాటించండి - ఏఎస్ఐ వెంకటేశులు



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని కుందుర్పి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు మండలంలోని ఆటో డ్రైవర్లను పిలిపించి రోడ్డు నిబంధనలు పాటించాలని కుందుర్పి ఏఎస్ఐ వెంకటేశులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టాక్స్ తో పాటు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్ సేఫ్టీ పై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు సోమనాథ్, భవాని ప్రసాద్, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా లోకనాథ శర్మ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షులుగా అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన తోటపల్లి లోకనాథ శర్మ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులుగా కోనూరు సతీష్ శర్మ (గుంటూరు), ప్రధాన కార్యదర్శిగా హెచ్.కె మనోహర్ రావు( కర్నూలు), కోశాధికారిగా ప్రసాద శర్మ (విజయవాడ) మరియు కార్యవర్గ సభ్యులుగా 11మందిని ఎన్నుకున్నారు. 2025-2029 సంవత్సరమునకు గాను నాలుగేళ్ల పాటు వీరు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర బ్రాహ్మణ సంఘ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమం కొరకు పేద బ్రాహ్మణ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పురాతన దేవాలయాలైన ఉపచారకుంట ఆక్రమణకు ప్రయత్నించడం హేయమైన చర్య

**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గంలోని అత్యంత పురాతన దేవాలయాలైన శ్రీ జంబుకేశ్వర స్వామి మరియు శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయాలకు పూజా కైంకార్యాల నిమిత్తం పూర్వం ఏర్పాటు చేసుకున్న ఉపచారకుంట (ఉపచరిత) అనే కోనేరును ఇటీవల కొంతమంది దురాక్రమణ చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు దేవాలయాల పూజా ఉపచారాలు (కైంకర్యాలు) కోసం ఈ కోనేరును పూర్వం వినియోగించేవారనీ, దీనిని ఉపచార కుంట అని, కాలక్రమేణ దీనినీ ఉప చరిత కుంట అని పిలవబడుతోంది. అయితే కాలక్రమంలో ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వల్ల కుంటలో పూడిక తీయలేకపోవడం కోనేరును శుభ్రపరిచేందుకు శ్రద్ధ తీసుకోకపోవడం తదితర కారణాలతో ఈ కుంట శిథిలావస్థకు చేరుకుంది. ఈ రెండు దేవాలయాలకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో అంతే ప్రాధాన్యత ఈ ఉపచరిత కుంటకు ఉన్నదని ప్రజల ప్రగాఢ విశ్వాసం. అంతే కాకుండా ఇటీవల శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన సుమారు రెండు కోట్లు నిధులలో ఈ ఉపచరిత కుంట అభివృద్ధి కూడా ఉన్నదని, అయితే ఈ ఉపచరిత కుంటను కొంతమంది



ఆక్రమణదారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని విశ్వ హిందూ పరిషత్ ఖండిస్తున్నది అన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ విషయమై స్పందించి హిందువుల భక్తి విశ్వాసాలతో ముడిపడిన స్థలమును ఆక్రమణలకు గురికాకుండా అడ్డుకొని వీలైనంత త్వరగా మం జూరైన నిధులలో ఉప చరిత కుంటను అభివృద్ధి చేయాలని అలాగే ఆక్రమ ణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలకు ప్రతిపాదించాలని స్థానిక ఈఓని విశ్వ హిందూ పరిషత్ విన్నవించుకొనడమైనది. ఇటీవల ఈ దురాక్రమణ విషయమై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం తహసిల్దార్‌ను, కలెక్టర్‌ను, జిల్లా, జోనల్ ఎండోమెంట్ అధికారులను కోరడమై నదని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండే మల్లికార్జున, బజరంగ్దళ్ కన్వీనర్ తట్టే నాగేష్, ఉపాధ్యక్షులు వగ్గా ఆంజనేయులు, అర్చక పురోహిత్ ప్రముఖ్, పూజారి ఆనంద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత జట్టు విజయకేతనం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎంత ఉత్కంఠ భరితంగా సాగింది. పురుషుల జట్టులో ఐదు మంది సభ్యులు ఉండగా మహిళల జట్టులో పదిమంది ఉన్నారు. పోటీలో మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేల బృందం ఈ బృందంలో కూడా పరిటాల సునీత ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, మానసిక ఉల్లాసం కూడా ఉంటుందని అభిప్రాయపడ్డారు. నిత్యం రాజకీయాలు, ప్రజా జీవితంలో ఒత్తిడికి గురయ్యే ప్రజాప్రతినిధులకు ఈ పోటీలు నిర్వహించడం ద్వారా వారికి కొంత రిలీఫ్ గా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా నేతల మధ్య ఐక్యతను కూడా పెంచే విధంగా ఈ పోటీలు దోహదపడతాయని సునీత అభిప్రాయపడ్డారు..

## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త కడమల కుంట, పాత కడమలకుంట ప్రభుత్వ బడులను విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప మంగళ వారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తొలుత కొత్త కడమలకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ ఒకటి, రెండవ తరగతి చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మండల విద్యాశాఖ అధికారి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని, బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసి సంబంధిత వివరాలను హెచ్ఎం హాపీ జున్నిసా ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాత కడమలకుంట గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ ఐదో తరగతి విద్యార్థుల తెలుగులో అభ్యసన సామర్థ్యాల ను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు నిర్వహిస్తున్న తరల్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలని పాఠశాల హెచ్ఎం మేరీ రోజా కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని వాణినగర్లో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించు కున్నారు. భక్తులకు జానపద కథలు చెప్పించారు. భక్తు లకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బెస్త సుబ్రహ్మణ్యం, రంగ నాయకులు, ఓబులపతి, ఓబులేసు, అశోక్, వినోద్, అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తన జొన్న రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలో పశుగ్రాస విత్తన జొన్న పండించే రైతులు తప్పనిసరిగా పం టల వివరాలను ఈ పంట లో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహే శ్వరమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని హావలగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామ హేశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ పశుగ్రాస విత్తన జొన్న పండించే రైతులు రాబోవు సీజన్లో కంపెనీ ప్రతినిధులతో చర్చించి రైతులు పండించే పశుగ్రాస విత్తన జొన్న కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. పశు గ్రాసం విత్తన జొన్నకి ప్రభుత్వ మద్దతు ధర వర్తింపచేసేలా ప్రభుత్వానికి నివేదిస్తామని భరోసా ఇచ్చారు. మండల వ్యాప్తంగా 7500 మంది రైతులు ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు వెల్లడించారు. మిగిలిన రైతుల ఏపీ ఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేసే విధంగా గ్రామస్థాయి అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర, పాల్తూరు, హావలిగి గ్రామ రైతులు గౌరీష్, బసవన్న గౌడ్, రమేష్, వన్నూరు స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో వైసీపీ హవా...

▸▸ మొదటి పేజీ తరువాయి

వైసీపీ హయాంలో అవినీతి అధికారిగా పత్రికలకు ఎక్కిన కళ్యాణ్ దుర్గం ఈఈ కి పదోన్నతి ఇచ్చి మరి అందలం కట్టబెట్టారు. అప్పటి స్థానిక మహిళా మంత్రి అండదండ్రులతో చెలరేగిపోయిన ఈ అధికారిని అప్పటికే అనంతపురం విద్యుత్ శాఖ ఉన్నతాధికారిగా ఉన్న ఎస్ (ఈ )సి అధికారిని తప్పించి మరి ఈయనకు పగ్గాలు కట్ట పెట్టడం వెనక ఆంతర్యమేమిటో నేటి దినపత్రిక సూర్య నిశిత పరిశీలనతో నిగ్గు తేల్చబోతోంది.

### తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో ఏం జరుగుతోంది..

అనంతపురం జిల్లా విద్యుత్ శాఖను అజమాయిషి చేయాల్సిన తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో ఏం జరుగుతుందో అంతు పట్టడం లేదు. అవినీతి అధికారుల భరతం పట్టాల్సింది పోయి.. వారికే అందలం కట్టబెట్టడం ఏమిటన్న ప్రశ్నలకు సమాధానాలు మృగ్యమయ్యాయి. తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో అనంతపురం జిల్లా వ్యవహారాలన్నిటిని ఆపరేట్ చేస్తున్న ఆ రిమోట్ ఎవరో త్వరలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## గిరిజన తండాల్లో తాగునీటి ఎద్దడికి పరిష్కారం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని షేక్షాన్నిపల్లి పంచాయతీ పరిధిలో రాచర్ల, షేక్షాన్నిపల్లి తండాల్లో పంచాయతీ అధికారులు తాగునీటి ఎద్దడి పరిష్కారానికి మంగళవారం చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి రాఘ వేంద్ర రాచర్ల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చేందుకు రాచర్ల తండాలో ఉన్న బోరుకు కనెక్షన్ ఇచ్చారు. అదేవిధంగా షేక్షాన్నిపల్లి తండాలో ఉన్న బోరులోకి అదనంగా పైపులను అమర్చారు. పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ తాండ గ్రామాల్లో తాగునీటి పరిష్కారానికి పంచాయతీ నిధులు వెచ్చించి తాగునీటి పనులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో తండావాసులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు తెలుగు నామ సంవత్సర వార్షికోత్సవాలు

### రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక తెలుగుబాషా సాంస్కృతిక శాఖ వారి రెండు రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనలు.

**పామిడి, మేజర్ న్యూస్ :** సంస్కారం,సాంస్కృతిక,సాంప్రదాయం,తెలుగు భాషాతత్వం,పద్ధతులు,వినయం, విజ్ఞానం,కట్టుబాట్లు, గౌరవ మర్యాదలు, తదితర లాంటివన్నీయి గ్రీష్మ కాలవాపి జలంబు వలె, సంస్కృతి వలే దిన దినంబు అడుగంటి పోయి మాయమైపోతున్న తరుణంలో మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం. దేవరాజు దాదాపు 12 సంవత్సరములుగా పౌరాణిక రంగస్థల పద్య నాటకాల యందు ఉచితముగా తన శక్తి మేరకు ఔత్సాహిక కళాకారులతో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా తన సమితి శిక్షణాలయంలో ఉచితముగా శిక్షణ ఇస్తున్నాడు.అందుకు ఫలితముగా గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మక తెలుగు భాషా,సాంస్కృతి శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు తెలుగు నామ సంవత్సర వార్షికోత్సవాల సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పౌరాణిక రంగస్థల నాటక ప్రదర్శనములు ప్రభుత్వ సహాయ సహకారంతో బీద కళాకారుల సహాయార్థమై స్వరరాగ నాటక కళా సమితికి రెండు గొప్ప ఉచిత పౌరాణిక పద్య నాటక ప్రదర్శనములు కల్పించినది. ఇందులో భాగంగా ఈనెల 21వ తేదీ శుక్రవారం పామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు రాత్రి 8 గంటలకు శ్రీసత్యహరిచంద్ర అను పూర్తి నాటకమును ప్రదర్శింపబడుచున్నది. కావున తిలకించుటకు అందరిని ఆహ్వానిస్తున్నాము. అలాగే గార్లదిన్నె మండలం కొప్పులకొండ గ్రామంలో 27వ తేదీ గురువారం రెండవ నాటకం ప్రదర్శింప బడునని, స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం. దేవరాజు, గౌరవ అధ్యక్షుడు పుంజా. కృష్ణారావు, డైరెక్టర్ స్టేజి మేనేజర్ కొప్పులకొండ బెస్తసుబ్రహ్మణ్యం లు ఒక పత్రికా ప్రకటనలో తెలుపుతూ ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## నారా రామ్మూర్తి నాయుడు జయంతి సందర్భంగా రక్తదానం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు జయంతి సందర్భంగా నారా రోహిత్ మరియు నారా రోహిత్ అభిమాన సంఘం నాయకులు కాంతారావు, సతీష్, బండారు శివ, బండారు పులి, రంగారావు వార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని బ్లడ్ డొనేషన్ నిర్వహితులను బ్లడ్ డోనర్లను అభినందించారు. సుమారుగా 60మంది రక్త దాతలు స్వయంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని కార్య నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, మాజీ కౌన్సిలర్ అంజి, హనుమంతు, మాజీ జెడ్పిటిసి మాతృ నాయక్, చిప్పగిరి ప్రతాప్, కోడి శీన మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవ నిర్మాణానికి 25, 116 /- అందజేత

### ఆమిదల రాము, లలిత దంపతులు

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి



దేవాలయ అభివృద్ధికి కూడేరు గ్రామానికి చెందిన అమిదాల తిమ్మక్క కుమారుడు, కోడలు అమిదాల రాము లలిత దంపతులు 25,116/- నగదును ఆలయ పూజారి మహేష్ స్వామికి అందజేశారు, ఈ సందర్భంగా ఆమీద్యాల రాము మాట్లాడుత్నూ భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం సంగశ్వర స్వామి ఆలయ అభివృ ద్ధికి నా వంతుగా ఉడుత భక్తిగా నగదును అందిస్తున్నానని తెలిపారు, అనంతరం ఆలయ పూజారి మహేష్ స్వామి ఆమిదల రాము కుటుంబ సభ్యులకు వారి పేరు మీద అర్చనలు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో, ఆమిదల రాము కుటుంబ సభ్యులు, అంకె రమేష్, అంకె సంగప్ప, సజ్జల సుధాకర్ నాయుడు, ఆలయ పూజారి మహేష్ స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెన్న అహోబిలం హుండీల ఆదాయం రూ.29.10 లక్షలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు దేవాలయ కార్య నిర్వహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించిన నగదును లెక్కించినట్లు ఆయన తెలిపారు 144 రోజుల్లో భక్తులు ముడుపులుగా హుండీల్లో వేసిన మొత్తాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కించినట్లు దేవాలయ కార్యనిర్వాణాధికారి చెప్పారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఆదిశేషనాయుడు పర్యవేక్షణలో భక్తులు హుండీల్లో వేసిన కానుకలను లెక్కించగా లెక్కింపుల్లో ఆలయానికి రూ.29,10,920 లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు హనుమాన్ సేవా సంస్థ, బళ్లారి వీరభద్ర సేవా సమితి సభ్యులు, ఉరవకొండ పోలీస్, కెనరా బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాల్ని బలిగొంటున్న కల్వర్టులు,

**ఎన్ని ప్రమాదాలు జరిగినా స్పందించని అధికారులు,**

**బస్సు డ్రైవర్లు భయంతో తాత్కాలిక రోడ్డును దాటుతున్న దుస్థితి,**

**ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి**





బెలుగుప్ప మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామసాగరం క్రాస్, తగ్గ వర్తి మధ్యలో గత పది సంవత్సరాలుగా కల్వర్టు పనులు ఆగిపోవడంతో కల్వర్టు నిర్మాణం జరగక పోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కల్వర్టు లో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు అలాగే ద్విచక్ర వాహనదారులు కల్వర్ట్ దగ్గర అదుపుతప్పి వాహందారులు క్రిందకు పడి తీవ్రగాయాలు అయిన సంఘటనలు ఎన్నో, కానీ అధికారులకు స్పందించలేదు అలాగే బెలుగుప్ప నుంచి కళ్యాణ దుర్గం రోడ్డు మార్గంలో విరుపాపల్లి వద్ద కాలువ కోసం రోడ్డు త్రవ్వడం జరిగింది. బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలకు తాత్కాలికరోడ్డు కోసంసైడ్ (దారి )మార్గం కాలువ ప్రక్కన ఏర్పాటు చేశారు. ఇక్కడ ద్విచక్ర వాహనాలు ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి, అంతేకాక రోడ్డుకి ఇరువైపులా కనీసం మట్టి కూడా వేయకపోవడంతో వేగంగా వెళ్లి ప్రాణాపాయం జరుగుతుంది. గతంలో బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ ఈ కాలువ దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయి మృతి చెందడం జరిగింది. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన రోడ్డు మార్గంలో రాకపోకలకు రోడ్డుకి ఇరువైపుల కాలువ ఉండడంతో డ్రైవర్లు భయంతో కాలువ దాటవలసి వస్తుందని డ్రైవర్లు వాపోయారు ,అలాగే ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహందారులు ఈ మార్గంలో అదుపుతప్పితే ప్రయాణికుల ప్రాణాలు కోల్పోవడం ఖాయమని వాపోతు న్నారు. ఈ మార్గంలో వర్షం వస్తే రోడ్డు ఏదో ,గుంతేదో కనిపించని పరిస్థితి ఏర్పడుతుందన్నారు, ఎన్ని ప్రమాదాలు జరిగిన అధికారం స్పందించడం లేదని, ఇలాంటి ప్రమాదాలు అరికట్టాలంటే ఈ కల్వర్టు కోసం త్రవ్విన గుంతని మూసివేయాలని, కాలువ దగ్గర రోడ్డుపై గుంతలు లేకుండా రోడ్డును వెడల్పు చేసి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు, వాహనదారులు విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.











## భక్తులను ఆకట్టుకుంటున్న దేవతా విగ్రహ ప్రతిమలు

కదిరి, మేజర్న్యూస్ : ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు కదిరి పట్టణంలో జరుగుతుండగా, స్వామి వారు ప్రతి రోజూ ఓ ఉత్సవంపై భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కదిరి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో దేవతా విగ్రహ ప్రతిమలను విద్యుద్దీపా కాంతులతో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవం మరో ఒక రోజు మాత్రమే ఉండడంతో భక్తులకు కదిరి పట్టణానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకొని ఆలయంలోనే బస చేస్తున్నారు. రాత్రి సమయాల్లో దేవతా విగ్రహ ప్రతిమలు మిరమిట్లు గొల్పేవిద్యుద్దీపా కాంతుల భక్తుల మదిని దోచుకొంటున్నాయి. ముఖ్యంగా ఆలయ తూర్పు రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకొంటోంది.

అలాగే వెంకటేశ్వరస్వామి, లక్ష్మిదేవి, పార్వతీ పరమేశ్వరులు, వినాయకుడు, గోమాత, సరస్వతీ దేవి ప్రతిమలు భక్తులను ఆకర్షిస్తున్నాయి.








## మందుల షాపులపై... ఔషధ నియంత్రణ అధికారుల కొరడా

### పలు దుకాణాలపై కఠిన చర్యలు

అనంతపురం, మేజర్ న్యూస్: ఔషధ నియంత్రణ అధికారులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే మందుల షాపులపై కొరడా జూలిపించారు. సోమవారం అనంతనగరంలోని 26 మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు పి. హనుమన్నా, అనంతపురం జోన్ 1 ఎస్. దాదా ఖలందర్, నంద్యాల ఔషధ తనిఖీ అధికారి కేశవ రెడ్డి, మదనపల్లి అధికారి జయరాముడు, రాయచోటి అధికారులు సంయు క్తంగా అనంతపురం పట్టణం నందు 26 మెడికల్ షాపులను తనిఖీ నిర్వహిం చారు. తనిఖీలలో ప్రధానంగా ప్రీస్క్రిప్షన్ లేకుండా యాంటీబయోటిక్స్ అమ్మకాలు, స్థిరాయిడ్స్, ఎన్ఆర్ఎక్స్ మత్తు కలిగించే మందులు అమ్మకాలు, ఫార్మసిస్ట్ లేకుండా మందులు అమ్మడం, సేల్స్ అమ్మకపు బిల్స్ లేకుండా మందుల అమ్మడం తదితర వివరాలు గురించి తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనికెల్లో 14 మెడికల్ షాపులలో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నట్లు, 12 మెడికల్ షాపులలో ఫార్మసిస్టు లేకుండా మందులు అమ్ముతున్నట్లు, 15 మెడికల్ షాపులలో అమ్మకపు బిల్స్ లేకుండా మందులు అమ్ముతున్నట్లు, పది మెడికల్ షాపులలో షెడ్యూల్ హెచ్ షెడ్యూల్ హెచ్ వన్ రికార్డ్స్ సరిగా మైంటైన్ చేయకపోవడా న్ని గుర్తించారు. ఈ విధంగా నిబంధనలు అధిక్రమించిన వారిపై డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్ 1940 రూల్స్ 1945 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.






## మునిసిపాలిటీపై మంత్రి లోకేష్ ప్రశంసలు

# ప్రతి ఒక్కరికి అంకితం..

**- మన మునిసిపాలిటీ అభివృద్ధి మనందరి బాధ్యత..**

**- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**- మున్సిపాలిటీ విజయం నాలుగు సంవత్సరాలు పూర్తి తో కేక్ కటింగ్ కార్యక్రమం**





తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి మున్సిపాలిటీ పై మంత్రి లోకేష్ ప్రశంసలు ప్రతి ఒక్కరికి అంకితం అని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఏకైక తాడిపత్రి మునిసిపాలిటీ విజయం సాధించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తో కలిసి కేక్ కటింగ్ జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో తాడిపత్రి ఒక్కటి విజయం సాధించడం తాడిపత్రి ప్రజలకు అంకితం అన్నారు.మునిసిపాలిటీ గెలిచిన అనంతరం మూడు సంవత్సరాల రెండు నెలల కాలం లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు నాతో పాటు ఎన్నో సమస్యలు ఎదుర్కొని ఎంతో ధైర్యంగా సాహసం చేశారు అన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేస్తే నేను నాతోటి కౌన్సిలర్లు కలసి దండయాత్ర చేస్తే గాని అభివృద్ధి పూర్తి కనుమరుగు అవకుండా కుదో గొప్పో కాపాడగలిగం అన్నారు. మన మునిసిపాలిటీ అభివృద్ధి మనందరి బాధ్యత అన్నారు.ప్రస్తుతం తిరిగి అలాంటి అభివృద్ధి సాధించడానికి మరొకసారి ప్రతి ఒక్కరూ కష్టపడాలి అన్నారు. సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ సచివాలయ పరిధిలోని వార్డులలో పర్యవేక్షణ ప్రతినిత్యం బాధ్యత వహించాలన్నారు. మీ చదువు మీకు వచ్చిన ఉద్యోగం భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. కష్టపడి పనిచేస్తే వచ్చే సంతోషం డబ్బులో లేదన్నారు. ప్రతి ఒక్కరు మారండి మార్పు రావాలి అన్నారు.తాడిపత్రిలో పుట్టడం ప్రతి ఒక్కరు దేవుడి వరంగా భావించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, టిడిపి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ఉచితంగా వినికిడి మిషన్లు పంపిణీ..




అనంతపురం మేజర్ న్యూస్: దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో మంగళవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు ఉచిత క్యాంపు నిర్వహించారు. మీ క్యాంపులో వినికిడి లోపం గల వారికి పరీక్షల నిర్వహించి ఉచితంగా వినికిడి మిషన్లు పంపిణీ చేశారు. ఇలాంటి మహెూన్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ముత్యాలంపల్లి డాక్టర్ రామ్మోహన్ చౌదరి పాల్గొన్నారు.

## కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసిన శ్రీవారి భక్తులు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో వెలసిన నవనారసింహ క్షేత్రాలలో ప్రహ్లాద సమేతంగా స్వయంభువుగా వెలసిన ప్రసిద్ధ నవనారసింహ క్షేత్రం. శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం అత్యంత ప్రాముఖ్యమైనది. ఈ పుణ్య క్షేత్రానికి అతి సమీపం లో కదిరి రూరల్ మండలంలోని కుమ్మర వాండ్ల పల్లి లో శ్రీ స్వామి వారు చెంచులక్ష్మీ సమేతంగా కొండల నరసింహుడుగా,కాటమరాయుడు గా వెలిశారు. ప్రస్తుతం కదిరి కొండగా పిలుస్తున్నాము. ఖాద్రీ పురాణం ప్రకారం నరసింహ స్వామి వారి ఆగ్రహజ్వాలలు ఉపశమింపజేయటానికి వ్యాసాది మునులందరూ ఈ పర్వతం వద్దకు చేరి స్వామి వారిని అనేక స్తోత్రములతో కీర్తించి శాంతింప జేసిన కారణంగా "స్తోత్రాద్రి" అని "వ్యాసమహర్షి" ఈ పర్వతమును కీర్తిం చెనని కథనం.ఈ పర్వతం కాలక్రమేణ కదిరికొండగా, ఖాద్రీ కొండగా పిలువబడుతోంది. ఖాద్రీ కొండకు పెద్దయెత్తున భక్తులు చేరుకొని గిరిప్రదక్షిణ చేశారు. ప్రతియేటా కదిరి పున్నమికి కొండపై జ్యోతి ప్రజ్వలన కు అనుకూలంగా ఏర్పాటు చేయాలని శ్రీ వారి భక్తులు కోరుకుంటున్నారు.

## వాటర్ ఫిల్టర్ అందజేసిన సర్పంచ్ నేత్రావతి



లేపాక్షి,మేజర్ న్యూస్: లేపాక్షి మండలం సిరి వరం గ్రామంలో జామియా మసీద్ లో రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులకు కోసం మంచినీటి సౌకర్యం కొరకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ నేత్రావతి తెలిపారు. ఈ సందర్భంగా వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి నందున మైనార్టీ లందరూ గ్రామ సర్పంచ్ నేత్రావతికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలో లోటస్ జిమ్ రమేష్‌కు రెండు పతకాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలోని లోటస్ జిమ్ అధినేత రమేష్ కు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట లో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో మాస్టర్ కేటగిరి విభాగంలో 75 కేజీల కేటగిరి విభాగంలో తృతీయ స్థానం సాధించారు. ఆదివారం సూళ్లూరుపేట జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ జరుగుతున్న 20 రోజుల క్రితం తెలుసుకొని క్రమం తప్పకుండా శ్రమపడి నా వంతు ప్రతిభ కనబరిచి చివరిగా మాస్టర్ కేటగిరి భాగంలో మూడో స్థానం సాధించి అనంతరం తన శరీర బరువు 75 కేజీల విభాగంలో మూడవ స్థానం సాధించాలనని చెప్పారు. కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఫోన్ ద్వారా రమేష్ కి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే ఇంకా రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో జరిగే జరిగే బాడీ బిల్డింగ్ పోటీ లకు వెళ్లి ఇంకా కొన్ని పథకాలు తీసుకురా వడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను అన్నారు.

## నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్...

### గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం అనే కథనానికి స్పందన..



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల దగ్గర అస్తవ్యస్తంగా ఉన్నా పారిశుధ్యం. చెత్తకు కుప్పకు నిప్పంటించారు నేటి దినపత్రిక సూర్యలో మంగళవారం కథనం రావడంతో స్థానిక మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ స్పందించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో పరిసర ప్రాంతాలను శుభ్రం చేపించి బ్లీచింగ్ పౌడర్ ని చల్లించారు. అలాగే సమస్యను గుర్తించారు. కొన్ని ఇళ్లలో నుండి నీరు బయటకి వస్తుండడంతో ఈ సమస్య ఏర్పడిందన్నారు. నేటి దినపత్రిక సూర్య పత్రికకు మండల అభివృద్ధి అధికారికి పంచాయితీ కార్యదర్శి నారాయణకు డాక్టర్ స్వరూపరెడ్డి నవీన హాస్పిటల్స్ సిబ్బందికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా గరుడు సేవలో శ్రీవారు





కదిరి, మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం మోహిని ఉత్సవంలో ఊరేగింపు నిర్వహించారు. పలువురు స్వామి వారి కాపులు వారికి స్వామికి ప్రత్యేక పూజల తో మొక్కు బడులు చెల్లించుకొన్నారు. మంగళవారం రాత్రి శ్రీవారు ప్రజా గరుడ సేవ ఉత్సవం లో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమాడ వీధుల్లో విద్యుత్ దీప కాంతుల మధ్య ప్రజా గరుడ సేవ ఉత్సవం లో ఊరేగుతున్న శ్రీవారి ని భక్తులను దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి యాగశాల లో నిత్య కైంకర్యాలు పూర్తిచేసిన అనంతరం మంటపోత్సవంకి శ్రీవారిని తీసుకొచ్చారు. రిత్వికులుమంత్రోచ్చారణలతో ప్రజా గరుడ సేవ ఉత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన ఏవీ నరసింహాచార్యులు , వేదమంత్రాలతో శ్రీవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి పట్టణానికి చెందిన కరణం లక్ష్మీపతిరావు, వానవోలు ఉభయ దారులకు వ్యవహరించారు. జానపద కళాకారులు, భజన బృందాలు, స్వామివారి ఉత్సవం ముందు భాగంలో జానపద పద్యాలు ఆలపిస్తూ కోలాటాలు వేయడం జరిగింది. అలాగే ఆలయంలో ప్రత్యేక హరికథ, చెక్కభజన లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాస రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవం లో డిఎస్పి శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి..

### – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పంపిణీ వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అరికట్టి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు కేసులు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న చౌకదాన్యపు బియ్యం తూకాల్లో మోసం జరగకుండా నిరంతర మీ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ప్రతి నెల మీ పరిధిలో ఉన్న 20 చౌక ధాన్యపు దుకాణాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఎం డి యు వాహనాలను, గ్యాస్ ఏజెన్సులను తనిఖీ చేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ ఎక్కడ లోపాలు తలెత్తుతున్నాయో వాటిని పరిశీలించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీలు రమేష్, సింధు, గ్యాస్ ఏజెంట్ ప్రతినిధులు పుట్టపర్తి, గోరంట్ల, కదిరి, తనకల్లు, ఒడిసి, వివిధ మండలాలకు సంబంధించిన, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిడ్నాపర్ల ముఠా ఆట కట్టించిన పోలీసులు

### – ముగ్గురి ప్రాణాలు కాపాడిన జిల్లా పోలీసులు – మూడు తుపాకులు 1,50,000 నగదు స్వాధీనం




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర సర్కిల్ పరిధిలో పోలీసులు కిడ్నాపర్ల ముఠా ఆట కట్టించి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రత్న మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి రత్న విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన కిడ్నాపర్లు ఏడుగురు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు తుపాకులు 7 తూటాలు 1,50,000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలియజేశారు. మడకశిర మండలం బి టి హళ్లి గ్రామానికి చెందిన మనోహర్ అనే వ్యక్తి మధుగిరి సమీపంలోని పుట్టిన హళ్లి గ్రామం వద్ద అదృష్ట భైరవి ఆలయం నిర్మిస్తూ అక్కడే ఉండేవాడన్నారు.ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం తుమకూరుకు చెందిన సిద్ధ గంగప్ప రాజేష్ మరో ఐదుగురు నిందితులతో కలిసి చెడు వ్యసనాలకు బానిసలై గుప్త నిధులు తవ్వితే ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని మా పొలంలో గుప్తనిధులు ఉన్నాయి తవ్వేందుకు రావాలంటూ మనోహర్ కోరారన్నారు . అందుకు ఆయన అంగీకరించకపోవడంతో గుడి వద్ద పూజలు చేసుకుంటూ ఉంటామని మాకు ఈ సాయం చేయాలని నిందితుల కోరడంతో మనోహర్ అంగీకరించాడన్నారాన్నారు.చిన్న వయసులోనే మను అదృష్ట భైరవి ఆలయం నిర్మిస్తూ బాగా డబ్బులు సంపాదించాడని అతనిని కిడ్నాప్ చేస్తే పెద్ద మొత్తంలో డబ్బులు లాక్కోవచ్చని భావించిన నిందితులు ఈ నెల ఆరవ తేదీన మనోహర్ స్వగ్రామమైన మడకశిర మండలం బి.టిహళ్లి వద్ద మను తోపాటు అతని డ్రైవర్ మనోహర్ మను అన్న రాజేష్ ను కిడ్నాప్ చేసి మధుగిరి వద్ద మను కార్యాలయం లోకి వెళ్లి డబ్బులు ఇవ్వాలని రెండు రౌండ్లు కాల్పులు జరిపి బెదిరించారన్నారు. ఈ క్రమంలో అసిస్టెంట్ రవి సాయంతో మను బంగారు నగల నమ్మి 11 లక్షల రూపాయలు నిందితులకు అప్పగించారన్నారు.ఆ డబ్బు తీసుకెళ్లిన రవి అనే అతనిని కూడా నిందితుల నిర్బంధించారన్నారు. ఇచ్చిన డబ్బు సరిపోవడంలేదని ఆస్తులను డబ్బు తీసుకురావాలంటూ మనోహర్ ను వదిలిపెట్టి మను సోదరుడు రాజేష్ డ్రైవర్ ఆర్. మను అక్కడే నిర్బంధించారన్నారు.అక్కడ నుంచి స్వగ్రామమైన మడకశిర మండలం బీటీ హళ్లికి వచ్చిన మనోహర్ గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పెనుకొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మడకశిర సీఐ రాజ్ కుమార్ , గుడిబండ ఎస్సై రాజకుల్లాయప్ప, రొల్ల ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా ఫిర్యాదుదారుడైన మనోహర్ చేత నిందితులను ఇక్కడికి రప్పించి అరెస్టు చేశారన్నారు .వారి వద్ద బందీలుగా ఉన్న ముగ్గురిని క్షేమంగా రక్షించారన్నారు.కేసును చేదించడంలో చాక చక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ రత్న అభినందించి రివార్డులను ప్రకటించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సలహా మండలి అభివృద్ధి కమిటీ సమావేశం మండల అధ్యక్షులు ప్రమీల మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగినటువంటి పనుల వివరాలు గత సమావేశాల్లో ఏవైతే నిర్ణయాలు తీసుకున్నామో వాటి పురోగతి గురించి చర్చించడం అయినది. అలాగే ప్రస్తుత వేసవిలో ఆసుపత్రికి వచ్చే రోగులకు వడదెబ్బ వలన వచ్చే లక్షణాలు వాటి నివారణ చర్యలు గురించి సిబ్బందితో చర్చించి త్వరితగతిన వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించాలని ఆదేశించడం జరిగింది. అలాగే ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రత గురించి పేర్కొంటూ ఇక్కడ ఆవరణంలో పిచ్చి మొక్కలు లేకుండా త్రాగునీరు సదుపాయం తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర కుమార్, డాక్టర్ మాధవి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే బాలకృష్ణ సేవా స్ఫూర్తితో హిందూపురం మున్సిపల్ 12వ వార్డు మోడల్ కాలనీ కౌన్సిలర్ రహమత్ బీ ఆధ్వర్యంలో వార్డు పరిధిలో ఉన్న పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర సరుకులు వార్డులో ఉన్న 150మంది పేద కుటుంబాలకు దుస్తులు మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఉగాది, రంజాన్ మాసం సందర్భంగా కౌన్సిలర్ రహమత్ బీ పేదలకు పంపిణీ చేస్తున్న సేవా స్ఫూర్తి మంచితనంకు నిదర్శనమని అల్లా ఆశీస్సులు అందరి పైన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి వల్ల ఆరోగ్యాన్ని విస్మరించకూడదు : డీఎస్పీ

### - పోలీసులకు ఈసీజీ పరీక్షలు చేస్తున్న వైద్యులు



ధర్మవరం/ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో విధులు ప్రతి పోలీసు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక షిర్డీసాయిబాబా కల్యాణమండపంలో డీఎస్పీ హేమంత్కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పోలీసులకు ఈసీజీ, 2డీఎకో,బీపీ తదితర పరీక్షలను సవేరా ఆస్పత్రి వైద్యులు నిర్వహించారు. ఇందులో దాదాపు 200 మందిదాకా వైద్యపరీక్షలను చేయిం చుకున్నారు. అదేవిదంగా పాత్రికేయ కుటుంబ సభ్యులకు కూడా వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు పని ఒత్తిడితో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని కావున ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ తెలి పారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై లు పాల్గొన్నారు.

## నృత్యాంజలి కార్యక్రమము విజయవంతం చేయండి

### - డాన్స్ మాస్టర్ మానస




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కళాజ్యోతిలో ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5గంటలకు మానస నృత్య కళా కేంద్రం వారిచే నృత్యాంజలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువు మానస తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ నృత్యం మనరు అయిన శోభా నాయుడు, శివశంకర్ మాస్టర్ కు కళాంజలి అర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రచయిత దర్శకులు తేజుమూర్తుల మురళీధర్, అల్ట్రా టీవీ డాక్టర్ హరిప్రసాద్, వరల్డ్ లేజర్ పప్పీట్ అవార్డు గ్రహీత షిండే చిదంబరం, రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెద్దిపోగు ఆనంద్, యాక్టర్ దర్శకులు అండ్ రివ్యూ ఐమాక్స్ కాలి చరణ్, రంగస్థలం సినిమా అండ్ బుల్లితెర నటులు మల్లాది భాస్కర్, టీవీ అండ్ సినిమా యాక్టర్ హైదరాబాద్ అల్లరి అర్జున్, త్రినంది అవార్డు గ్రహీత టీవీ అండ్ సినీ నటులు ఆకెళ్ళ గోపాలకృష్ణ, తోలుబొమ్మల చిత్ర కళాకారులు ధరవాయి చలపతి పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ నృత్యాంజలి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

## ఒప్పంద పత్రాలు అప్పగింత



కదిరి, మేజర్ న్యూస్ : పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు షబ్బీర్ భాష కి త్రి కె డబ్ల్యూ ఎస్ గ్రూప్ టాప్ సోలార్ ఇన్సులేషన్ చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం కదిరి డివిజన్ ఏఈ చెన్న కృష్ణ ఇంజక్షన్ చేయడం జరిగింది. అలాగే వినియోగదారునికి ఒప్పంద పత్రాన్ని అందజేశారు. సోలార్ వేసుకోవడం ద్వారా 78 వేల సబ్సిడీ అని వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ ఏఈ చిన్న కృష్ణయ్య, లిఖిత్ కుమార్ రెడ్డి, వెండర్ ఎల్ ఎస్ అల్లా బకాష్ , షాభాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో.....

# 10 పడకలుగా డయాలసిస్ విస్తరణ



ధర్మవరం మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న కిడ్నీ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో, ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో డయాలిసిస్ సెంటర్ ను 5 పడకల నుండి 10 పడకలకు విస్తరించినట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి, దివంగత భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా గత ఏడాది డిసెంబర్ 25న ఈ డయాలిసిస్ సెంటర్‌ను 5 మిషన్లతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అయితే, డయాలసిస్‌కు అవసరమైన రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా మరో 5 మిషన్లను ఏర్పాటు చేసినట్లుగా ఎక్స్ వేదికగా పేర్కొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్. దీనితో ఆసుపత్రిలో డయాలిసిస్ పడకల సంఖ్య 10కి చేరుకుంది. ఈ డయాలిసిస్ సెంటర్ విస్తరణ ద్వారా మరింత మందికి సౌకర్యవంతమైన వైద్యం అందుబాటులోకి వస్తుంది అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని ఆసుపత్రుల్లో ఇదే తరహా సౌకర్యాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ యోచన కూడా ఉంది అని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.

# బాల్యవివాహాల నిలుపుదలపై అవగాహన



ధర్మవరం/ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమావేశపు భవనంలో మహిళా శిశుసంక్షేమశాఖ, జిల్లా బాలల పరిరక్షణసమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త. ఆధ్వర్యంలో బాలల న్యాయచట్టం, బాల్యవివాహాలపై అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ మేరకు మంగళవారం రెవిన్యూడివిజన్ స్థాయి మహిళా పోలీసులు,పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన సీడీపీఓ కవిత మాట్లాడుతూ...వార్డు, గ్రామ సచివాలయాల్లో పిల్లలు, మహిళలు ప్రశాంతంగా ఉం డటానికి గ్రామాలలో పనిచేయడానికి ప్రతి మహిళా పోలీసులు పిల్లల కోసం ఉన్న చట్టాలను క్షున్నంగా తెలుసుకోవా లన్నారు. బాలికలు లైంగికవేధింపులకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలలో స్కూల్ విజిట్ చేసి ఎవరైతే దుర్భరమైన పరిస్థితులలో ఉన్న పిల్లలు, ఒంటరి తల్లిదండ్రులు ఉన్న పిల్లలు ఇబ్బందులు గురి కాబడే పిల్లలు ఉంటారో వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేయడం వల్ల ట్రాప్ చేయడం వంటివి జరగకుండా చూసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మహేష్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి, మురళీధర్, సోషల్ వర్కర్ ఆనంద్, వనజాక్షి పాల్గొన్నారు.

# ప్రకృతి పచ్చగా ఉంటే.. మనం ఆరోగ్యంగా ఉంటాం

### - మొక్కలు నాటడం ప్లాస్టిక్‌ని నిర్మూలించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలి



పెనుకొండ మేజర్ న్యూస్:పెనుగొండ పట్టణ పరిధిలోని శ్రీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -%×% ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో కలిసి కళాశాల లో కియా లైబ్రరీ ఆవరణ నందు చెట్లకు పాదులు తీయడం పిచ్చి మొక్కలను కాలేజీ ముందు ఉన్నటువంటి పార్కు నందు ముళ్ళ కంపలను తొలగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క వాలంటరీ కూడా కళాశాల ఆవరణలో ఉన్నటువంటి ప్రతి చెట్టును నీరు పోసి బతికించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలియజేశారు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం ఎండతో తీవ్రత దృష్టి కి వాలంటరీ కూడా తమ తమ స్వీయ రక్షణతో పాటు ప్రతి ఒక్క వాలంటీర్ కూడా చెట్లను బతికించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రరీ శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని జిల్లా మాల మహానాడు సంఘాల నాయకులు కోరారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ మాల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఓబులేసు, సమత సైనిక్ గల జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగల కంటే మాలల జనాభా అత్యధికంగా ఉందని, ఓటర్లలో కూడా మాలలు ఎక్కువగా ఉన్నారని, ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యూనిట్ గా తీసుకొని చేయాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్లో రాష్ట్ర యూనిట్ గా ఎస్సీ వర్గీకరణ విద్యా ఉద్యోగ రంగాలలో ఏ, బి ,సి రెల్లి, మాదిగ, మాల 1,6,5,7,5 క్యాబినెట్ ఆమోదం తెలపడం, దళిత ఎమ్మెల్యేలు సహకరించడం శుభ పరిణామం అన్నారు. అయితే అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాల్సిన వారు విడిపోవడం బాధాకరమన్నారు. వర్గీకరణ 2011 జనాభా ప్రాతిపదికన జరిగిందని, కేంద్ర ప్రభుత్వం 2025 జనాభా లెక్కలు, కుల గణన చేసి ఎస్సీ జనాభా అధికారికంగా ప్రకటించి, దాన్ని రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దళిత ఎమ్మెల్యేలు పునరాలోచించి వర్గీకరణ జిల్లా యూనిట్ గా చేస్తే భవిష్యత్తులో మాలలు ఉద్యమాలు, రాస్తారోకోలు, నిరసనలు, కోర్టులను ఆశ్రయించాల్సి వస్తుందని, రాష్ట్ర యూనిట్ గానే ఎస్సీ వర్గీకరణ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకే గోవర్ధన్, బి సురేంద్ర, అనిల్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చనిపోయిన డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలి - సిఐటియు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో చనిపోయిన అనంతపురం నగర శివారులోని హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ లో గ్యాస్ వాహన డ్రైవర్ కదిరయ్యకు సిఐటియు జిల్లా కమిటీ మంగళవారం పూల మాల వేసి సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నాగమణి, నాగేంద్ర మాట్లాడుతూ హెచ్.పీ గ్యాస్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న కదిరయ్య విధి నిర్వహణలో న కడప జిల్లా ఎర్రగుంట్ల వద్ద ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు, చంద్ర వర్కర్లు భార్గవ్, రాఘవరెడ్డి,సురేష్,హరి,రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు యూనిక్ ఐడి తప్పనిసరి : ఏవో



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల ఏవో శ్రీహరి నాయక్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల్లో అక్రమా లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇచ్చేందుకు నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. రైతుకు విశిష్ట గుర్తింపు ప్రక్రియ కార్యక్రమాన్ని ఇప్పటికే చాలా మంది రైతులకు యూనిక్ ఐడి ఇవ్వడం జరిగింది. మండలం లోని ప్రతి ఒక్క రైతు కూడా వారి గ్రామాల్లో దగ్గరగా ఉన్న రైతు సేవా కేంద్రాల లోకి వెళ్లి ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని రైతు యొక్క యూనిక్ ఐడి పొందాలన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెం ట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ద్వారా ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ లో రైతు వివరాలను నమోదు చేస్తారన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్లి విశిష్ట గుర్తింపు సంఖ్య పొందవ చ్చున్నారు.

## చెట్టు పైనుండి కాలుజారి పడి తెదేపా నాయకుడు మృతి



గుడిబండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పూజారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చంద్రప్ప సోమవారం చింత చెట్టు ఎక్కి చింతపండు సేకరిస్తుండగా అకస్మాత్తుగా కాలుజారి కిందపడి చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపిరాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మంగళవారం మృతుని స్వగృహం వద్దకు చేరుకొని, చంద్రప్ప భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెదేపా అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, ధైర్యం చెప్పారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## ఉచిత సామూహిక వివాహలకు దరఖాస్తు చేసుకోండి..

### – ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు శ్రీరామనవమి ఉత్సవాలు సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించబడును ఈ సందర్భంగా..ఆలయ కమిటీ చైర్మన్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరము లాగానే ఈ సంవత్సరం కూడా ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించబడును వివాహం చేసుకోదలచిన వారు ఈరోజు నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు నీలకంఠాపురం ఆలయంలో వివరాలు నమోదు చేయించుకోవాలని ఆయన తెలియజేశారు.

## సీసీటీవీ కెమెరా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీసీటీవీ కెమెరా టెక్నీషియన్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. ఈ శిక్షణలు బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్ లో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి ఐటిఐ, ఇంటర్ ,డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ ఆ పైన చదివిన వారు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులన్నారు. ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ లింక్ కలిగినా మొబైల్ నెంబర్ కలిగి ఉండాలని, కోర్సు వ్యవధి 3 నెలలు ఉంటుందని శిక్షణ అనంతరం వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించటం జరుగు తుందని తెలియజేశారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ను 7981541994 సంప్రదించాలని కోరారు.

## ఉద్యోగాలకు 11 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపిక



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండుమల గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఉద్యోగ విజయోత్సవం, వార్షికోత్సవ కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ రంగస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ, సాంకేతిక విద్యలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నా యన్నారు. అనంతరం వివిధ కంపెనీలకు పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థుల ను ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ రంగస్వామి అందజేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల పల్లెనిద్ర

### – సమస్యాత్మక గ్రామ ప్రజలకు

### డిఎస్పి విజయ్ కుమార్ పలు సూచనలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లో పోలీసులు పల్లె నిద్ర బాట పట్టారు. పుట్టపర్తి మండలం సమస్య శాత్మక గ్రామమైన వెంగళమ్మ చెరువులో రాత్రి బస చేసిన డిఎస్పి విజయ్ కుమార్ గ్రామస్తులతో సమావేశమై పలు సూచనలు చేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పరిస్థితులను ఆరా తీశారు.గ్రామంలో శాంతిభద్రత కు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్ళినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలు,మహిళలు, బాలికలపై జరిగే నేరాల గురించి ,సైబర్ మోసాల బారిన పడకూడదని,అపరిచితుల కాల్స్ లింక్ లు క్లిక్ చేయరాదని, బ్యాంకుల ఓటీపీలో ఎవరికి చెప్పరాదని మోసాలపై డిఎస్పి అవగాహన కల్పించారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో సమస్యలు లేకుండా యువకులు కృషి చేయాలని ఆయన యువతకు సూచించారు. ప్రజలు వివాదాల జోలికి వెళ్లకుండా ప్రశాంత జీవనం సాగించాలని పదేపదే గొడవలకు వెళితే జైల్లకు పంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి రూరల్ ఎస్ఐ లింగన్న , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు

# ఉపయోగపడని స్వచ్ఛభారత్ శౌచాలయాలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో స్వచ్ఛభారత్ లో భాగంగా శౌచాలయాలు కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించిన అప్పటినుంచి ఇప్పటివరకు నిరుపయోగంగా ఉన్న పరిస్థితి నెలకొంది. పేరుకు మాత్రమే ఉన్న స్వచ్ఛభారత్ శౌచాలయాలు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఇరువైపులా రెండు, బస్టాండ్ లోపల ఆవరణంలో ఒకటి నిరుపయోగంగా ఉండడం గమనార్హం. నిత్యం ప్రయాణికులతో సందడిగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన శౌచాలయాలకు తాళాలు వేసి ఎవరు వెళ్లకుండా, రేకులను సైతం అడ్డు వేశారు. స్థానిక బస్టాండ్ లో రుసుము చెల్లిస్తున్నవి యధావిధిగా కొనసాగుతున్నాయి. ఉచితంగా ప్రయాణికులకు ఏర్పాటు చేసినవి పేరుకు మాత్రమే ఉన్నాయి అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు చాలా అనుకూలంగా మరియు కర్ణాటక రాజధాని బెంగళూరు చాల దగ్గరగా ఉండడం, నిత్యం బస్సులతో బస్టాండ్ రద్దీగా ఉండే తరుణంలో నిరుపయోగంగా ఉన్న శౌచలయాలను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పునః ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్ వివరణ



ప్రారంభించిన కొద్ది రోజులు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. తర్వాత మూసి వేశారు. నెలసరి జీతం ద్వారా పరిశుభ్రత చేయడానికి వాటికి కార్మికుల అవసరం ఉంది. అందువలన ఏజెన్సీల ద్వారా ఏర్పాటు చేయగలిగితే ఇక్కడ వాటర్ సప్లై పైపు లైన్ అన్ని సదుపాయాలు కల్పించి సౌచాలయలు పునః ప్రారంభించడానికి అవకాశం ఉందన్నారు.

## పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓబులదేవరచెరువు మండలంలోని బిజెపి కాలనీకి ఎం. కొత్తపల్లి సర్వేనెంబర్ 216 విస్తీర్ణం 2. 71 సెంటు ప్రభుత్వ భూమిని మండలంలోని 14 పంచాయతీలు పేద ప్రజల కోసం ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ టీఎస్ చేతన్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఫిర్యా దు పై కచ్చితంగా విచారణ చేసి ఇంటి పట్టాలు మంజూరు కి తాసిల్దార్ కి ఆదేశిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులదేవరచెరువు మండల బీజేపీ అధ్యక్షులు వీరాంజనేయులు, అమడగూరు అధ్యక్షుడు వేమనారాయణ, సున్నం పల్లి రంగారెడ్డి, అశ్వర్థప్ప , మేకల వెంకటరమణ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి

### – సోమేష్ నగర్‌లో రూ. 10 లక్షలతో డ్రైనేజీ కాలువలు, తాగునీటి పైపులైన్ ఏర్పాటు

### – కె.కుంట్లపల్లి సచివాలయ కార్యదర్శి రామ్మోహన్



కదిరి రూరల్, మేజర్‌న్యూస్ : కదిరి రూరల్ మండలంలో కె.కుంట్లపల్లి పంచాయతీని ఉన్నతాధికారుల సహకారంతో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు గ్రామ సచివాలయ కార్యదర్శి రామ్మోహన్ పేర్కొన్నారు. పంచాయతీలోని గ్రామాల్లో ఇప్పటికే మౌలిక సదుపాయల కల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పంచాయతీలోని సోమేష్ నగర్ నందు దాదాపుగా రూ. 10లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు కార్యదర్శి వివరించారు. అందులో భాగంగానే సోమేష్ నగర్ నందు తాగునీటి కోసం ఇప్పటికే నూతన బోరుబావిని తవ్వించామని, త్వరలోనే బోరు మోటారు ఏర్పాటు చేసి, ఇంటింటికి కొళాయి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు సోమేష్ నగర్‌లో డ్రైనేజీ కాలువలు లేవని, ప్రస్తుతం 300 మీటర్లు డ్రైనేజీ కాలువలు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సైడ్ కాలువల నిర్మాణానికి మట్టిని తీయించి, నేటి నుంచి డ్రైనేజీ కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. అలాగే పంచాయతీలోని గ్రామంలో మౌలిక వసతులు కల్పనతో పాటు ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయ కార్యదర్శి రామ్మోహన్ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే పంచాయతీ ప్రజలు మన్ననలు పొందుతున్నారు. ప్రతి రోజూ ప్రభుత్వ నిర్దేశించిన సమయానికంటే ముందుగానే సచివాలయానికి చేరుకోవడంతో పాటు ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కె.కుంట్లపల్లి పంచాయతీని ఆదర్శ పంచాయతీ నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫృధ్వి పాల్గొన్నారు.

# 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సి.సి.కెమెరాల అందజేత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వితరణ... ఆత్మకూరు సర్కిల్ కు 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సి.సి.కెమెరాల మొబిస్ కంపెనీ అందజేశారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 33 లక్షల విలువ చేసే 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సి.సి కెమెరాలు అందజేసిన మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ (హుండాయ్ అనుబంధ) కంపెనీ వారిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. ఆత్మకూరు పోలీసు స్టేషన్ ఆవరణ లో సి.సి.కెమెరాల అందజేత కార్యక్రమం నిర్వహణ... దాతలైన హుండాయ్ మొబీస్ కంపెనీ ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఆత్మకూరు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ల పరిధిల్లోని అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి వీటిని ఉపయోగిస్తామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణల కోసం ప్రతీ ప్రాంతంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర డిజిపి చర్యలు చేపడుతుంద న్నారు. రాష్ట్రంలో ఒక లక్ష కెమెరాల ఏర్పాటు లక్ష్యం కాగా... జిల్లాకు 3,500 సి.సి కెమెరాల ఏర్పాటు లక్ష్యంగా ఇచ్చారన్నారు. ఇందులో 10 శాతం సిసి కెమెరాలను హుండాయ్ మొబిస్ కంపెనీ వారు అందజేయడం ముదావహమన్నారు. రాష్ట్ర డిజిపి



హరీష్ కుమార్ గుప్తా స్ఫూర్తితో ... జిల్లాలో భారీగా సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని అన్నారు. నేరాల నియంత్రణ ( క్రైం ప్రివెన్సన్ క్రైం డిటెన్సన్ ), ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణలతో పాటు రోడ్డు ప్రమాదాల కట్టడి, మహిళల భద్రతలో కూడా సి.సి.కెమెరాల పాత్ర కీలకమని ఎస్పీ స్పష్టం చేశారు. సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలు అధికంగా ఉన్న ఆత్మకూరు సర్కిల్ లో సుమారు 40 నుండీ 50 గ్రామాలు ఉంటాయి. ఈ 300 సిసి కెమెరాలు చాలా ఉపయోగపడతాయన్నారు. పోలీసు విధుల్లో సి.సి. కెమెరాల పాత్ర ముఖ్యమయ్యిందని... ఒక సి.సి. కెమెరా పదుల సంఖ్యల పోలీసులతో సమానమ న్నారు.. గ్రామాలలో చీమ చిటుక్కుమన్నా... చట్ట వ్యతిరేక చర్యలకు దిగినా పోలీసులకు తెలిసిపోతుం దన్నారు. 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సిసి కెమెరాలు ఆత్మకూరు సర్కిల్ కు అందజేయడంలో చొరవ చూపిన అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశులు, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ లను అభినందించి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ ఇయాంగ్ డియెక్ సూచనలతో ఆ కంపెనీ హెచ్ ఆర్ జి ఏ కోఆర్డినేటర్ హు మిన్ హెూ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.ఎన్ శ్రీనివాస్, సిఎస్ఆర్ ఇన్చార్చి సింధుజ, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశులు, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్, ఎస్సై విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పది పరీక్షల్లో ప్రశ్నాపత్రం గల్లంతు

### – ఇద్దరు అధికారుల సస్పెన్షన్

రాయదుర్గం, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల్లో భాగంగా ఓపెన్ పది పరీక్షల ప్రశ్నాపత్రం గల్లంతు కాగా . పరీక్షా కేంద్రంలో హిందీ లాంగ్వేజ్ లో పరీక్ష రాస్తున్న ఒకే విద్యార్థి ఉండడంతో వేరే కేంద్రం నుండి ప్రశ్నాపత్రాన్ని మొబైల్ లో ఫోటో తీసుకుని వాట్సాప్ ద్వారా సెండ్ చేసి, ఆ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థికి ఇచ్చి పరీక్ష రాయించిన ఘటన రాయదుర్గం లో చోటు చేసుకుంది. రాయదుర్గం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హిందీ లాంగ్వేజ్ లో ఒకే విద్యార్థి పరీక్ష రాస్తోంది. ఈ ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ కు వెళ్లి డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ మంజునాథ, చీఫ్ సూపరింటిండెంట్ ఈశ్వరప్ప ఇద్దరు వెళ్లి పోలీస్ స్టేషన్ నుండి తీసుకురావాల్సి ఉండగా చీఫ్ సూపరింటిండెంట్ మాత్రమే వచ్చి తీసుకెళ్లారు. దారి మధ్యలో ఏమి జరిగిందో తెలియదు. కేంద్రానికి వెళ్లి విద్యార్థికి ప్రశ్నాపత్రం అందించే సమయంలో ప్రశ్నాపత్రం బండిల్ కనబడక పోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు వేరే పరీక్షా కేంద్రం నుండి ప్రశ్నాపత్రం తెప్పించి ఆలస్యంగా పరీక్షా రాయించారు. ఈ సంఘటనను విద్యాశాఖ అధికారులు గోప్యంగా ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారులు హుటాహుటిన రాయదుర్గం చేరుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఎట్టకేలకు రాత్రికి బండిల్ దొరికినట్లు సమాచారం. ప్రశ్నాపత్రం గల్లంతుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ఈశ్వరప్ప. డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మంజునాధను జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ ప్రసాద్ బాబు సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.

### పరీక్ష ప్రశ్నపత్రం గల్లంతుపై సమగ్ర విచారణ చేపట్టాలి

#### – బి. మ్లలికార్జున, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, రాయదుర్గం



పదవ తరగతి పరీక్షల మొదటి రోజునే ఓపెన్ పది పరీక్షల్లో ప్రశ్నాపత్రం గల్లంతుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి. ఇది పూర్తిగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే. ఇందుకు కారకులైన వారిని నస్పెండ్ చేయడం కాదు. పూర్తిగా విధుల నుండి తొలగించాలి. ప్రశ్నాపత్రాల గల్లంతుపై స్థానిక మండల విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నారు? వారు కూడా బాధ్యత వహించాల్సి ఉంది. ఈ ప్రశ్నాపత్రాల గల్లంతుపై సమగ్రమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన మండల విద్యాశాఖ అధికారులపై కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

# ఈ ఫోటో ఎప్పటికీ గుర్తుండిపోతుంది

### – సీఎం, మంత్రులు, తోటి శాసనసభ్యులతో ఫోటో దిగిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### – తోటి ఎమ్మెల్యేలతో కలిసి అరకు కాఫీ తాగిన ఎమ్మెల్యే సునీత

**రామగిరి మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులు అందరికి ఎప్పటికీ గుర్తుంటుం దని రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం రోజు అసెంబ్లీ సమావేశాల సందర్భం గా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలంతా కలసి ఫోటోలు దిగారు. ఆ తర్వాత మహిళా మంత్రు లు, మహిళా ఎమ్మెల్యే లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో ఫోటో దిగారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను ఎమ్మెల్యే సునీత పంచుకున్నారు. ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం గర్వకా రణంగా ఉందన్నారు. ప్రజలు నన్ను నాలుగవసారి గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు



ఎంతో మంచి వాతావరణంలో జరిగాయన్నారు. తొలిరోజు వైసిపి శాసనసభ్యులు వ్యవహరించిన తీరు మినహా ఈ సమావేశాలు ఎంతో సంతృప్తిని చ్చాయన్నారు. కొన్ని సందర్భాల్లో మా నియోజకవర్గ సమస్యలు మాట్లాడేందుకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. మరోవైపు దక్షిణ భారతదేశంలో ఎంతో పేరు పొందిన అరకు కాఫీ కి సంబంధించిన స్టాల్ ను అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులతో కలసి స్పీకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే సునీత అరకు కాఫీ తాగారు. అరకు కాఫీకి ఒక ప్రత్యేకత ఉందని... ఏపీలోనే కాకుండా దేశంలోనే ఇది ఒక బ్రాండ్ అని ఆమె కొనియాడారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## ఆధార్ నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకూడదు..

### – కలెక్టర్ టీఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధార్ నమోదు, ఆప్షన్ లో తప్పులు, పొరపాట్లు జరగ కుండా చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆధార్ నమోదుపై జిల్లా కమిటీతో సమా వేశం నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్,జీఎస్ డబ్ల్యూ, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాల న్నారు. కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్రోల్ మెంట్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్రోల్మెంట్ అనే విధానాన్ని అవలంభించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 54,013 మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఆధార్ నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. తప్పుడు డాక్యుమెంట్లను అప్లోడ్ చేసి ఆధార్ సర్వీసులు అందిచిన వారిపై అపరాధ రుసుమును విధించడం జరుగుతుందనారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆర్ సెంటర్లను జిల్లా యంత్రాగం తనిఖీ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాటిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలలో ఆదర్శ స్పెషల్ క్యాంపులు నిర్వహించాన్నారు. ఈ సందర్భంగా ఆధార్ స్టేట్ రీజినల్ కార్యాలయం సహాయ మేనేజర్ దామోదర్ జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతి 0–5, పిల్లల నమోదు, మొబైల్, నమోదు సందర్భంగా తిరస్కరణకు గురవుతున్న అంశాలు, సాంకేతిక సమస్యలు, తదితరాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శెట్టూరు మండలంలో వెంటనే ప్రారంభించాలి

### ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల డిమాండ్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా అంటేనే కరువు జిల్లా, అందులో కళ్యాణదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం శెట్టూరు మండలంలో గత రెండు సంవత్సరాల క్రితం మంజూరైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన వసతి భవనాలు లేక, మంజూరైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ప్రారంభించకుండా అధికారులు కాలయాపన చేస్తూ వచ్చారన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, విద్యార్థి సంఘాల ముఖ్య నాయకులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యులు సెట్టూరు మండలం ములకలేడు (పెరుగు పాల్యం,) వద్దగల సాంఘిక సంక్షేమ వసతి గృహంను పరిశీలించడం జరిగింది. ఈ యొక్క సంక్షేమ హాస్టల్ నందు సుమారుగా 500 మంది విద్యార్థులు చదువు కునేందుకు భవనాలు అనుకూలంగా ఉన్నాయి. కొన్ని మరమ్మత్తులు కల్పించుకొని, ఈ భవనాలలో నిర్వహించే కొనుటకు అనుకూలంగా ఉన్నందున జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ అధికారులు, స్థానిక కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమీలినేని సురేంద్రబాబు వెంటనే చొరవ తీసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, నిరుపేద విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించాలని తెలియ జేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి, డాక్టరేట్ అవార్డు గ్రహీత హెచ్, అక్కులప్పమాదిగ, ఎమ్మార్పీఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ, ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు నిర్మెట్లఎల్లన్న మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ నగేష్, ఎస్సీ ఎస్టీ పరివేక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, విద్యార్థి సంఘం నాయకులు పాపిరెడ్డిపల్లి పృధ్వి, ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణమూర్తి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు చింతర్లపల్లి గౌరయ్య మాదిగ, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు జన్నే సురేష్ బాబు మాదిగ, కళ్యాణదుర్గం మండలం అధ్యక్షులు విట్లంపల్లి ధనంజయ మాదిగ, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు ఆర్, లక్ష్మన్న మాదిగ, బొబ్బర్లపల్లి రాజశేఖర్ మాదిగ, మల్లెల నారాయణ మాదిగ, మొదలగు వారు పాల్గొన్నారు.



## హలో మాల చలో తిరుపతి పోస్టర్ల విడుదల

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ క్రీమీలేయర్ ను మాలలు వ్యతిరేకిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు తెలిపారు. మంగళవారం విడపనకల్ మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో హాలోమాల చలో తిరుపతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ రాయలసీమ మాలల ఆధ్వర్యంలో మార్చి 23 తేదీన జరిగే హలో మాల చలో తిరుపతి కార్యక్రమానికి రాయలసీమ వ్యాప్తంగా మాలలు పెద్ద ఎత్తున తరలి రావాలని మొలక బాల రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుంకన్న, మునయ్య, గోవిందు, వీరేష్, వీరేంద్ర కుమార్, ఉపేంద్ర, శేఖర్, సూరి మల్లేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవ హక్కుల రాయదుర్గం అధ్యక్షులు ఓబులేష్‌కి ఘన సన్మానం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఏఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సేవ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఓబులేష్ కి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ సేవభారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ ఆకలి బంధం సేవ సంస్థ సభ్యులు సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులుగా ఓబులేషును నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాం అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే నియోజవర్గ స్థాయి రిపోర్టర్ గా పనిచేస్తూ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ సమస్య వచ్చిన విలేకరుగా తన వృత్తిని నిర్వర్తిస్తూ ముందుకు వెళుతున్న ఓబులేష్ కి మరింతగా ఉన్నత స్థాయిని పెంచేలా పేద ప్రజల మానవ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన వారికి అండగా ఉంటూ న్యాయపోరాటం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇప్పటికీ పూర్తి అవగాహన లేకుండా కొన్నిచోట్ల ఉండడం జరుగుతుంది. అలాంటి వారికి ఈ దేశంలోన రాష్ట్రంలోన న్యాయస్థానలు పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ఈ చట్టంలో లోబడి ఉన్నటువంటి ప్రతి కార్యాలయంలో ప్రజా మానవ హక్కులు ఏంటని తెలియజేసి వారిని చైతన్య పరచడంలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన సందర్భం ఉంది వీటి పైన పూర్తిస్థాయిలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘంగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి అవసరాలను వారి కష్టాలను తీర్చాలని, చట్టాల్లో ఉన్నటువంటి సమస్యలను తెలియజేసి వారికి తోడ్పాటుగా ఉండాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షుడు కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థ సభ్యులు దినకర్ జునైద్ జాఫర్, చిన్న సేవ భారత్ ట్రస్టు సభ్యులు రామంజి, నాగరాజు, రమేష్ తదితరుల పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం క్రాస్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరొక యువకునికి గాయాలు అయిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బెలుగుప్ప గ్రామానికి చెందిన బోయ చంద్ర కుమారుడు సతీష్ కుమార్ (18) అనంతపురంలో ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి ఇటీవలే ఇంటికి వచ్చాడు. తనతో పాటు అదే కళాశాలలో చదువుతున్న స్నేహితుడు కనగానపల్లి మండలం భానుకోట గ్రామానికి చెందిన పవన్ కుమార్ తో కలిసి సోమవారం ఉరవకొండ మండలం వై రాంపురంలో జరిగే ఎర్రి తాత రథోత్సవానికి వెళ్లి అనంతరం ద్విచక్ర వాహనంలో తిరుగు ప్రయాణమైన వారు రామసాగరం క్రాస్ వద్దకు చేరుకోగానే అదుపుతప్పి కిందుకు పడ్డారు. చీకటిలో అటుగా వచ్చిన కొందరు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపి అంబులెన్స్ లో కళ్యాణదుర్గం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సతీష్ కుమార్ మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన పవన్ కుమార్ కు చికిత్సలు అందించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చండి..



## ప్రభుత్వ విప్ కాలవ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధుల బృందం

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకి సామాజికవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల బృందం విన్నవించింది. భావితరాల భవిషత్ ను దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి త్వరగా సానుకూల నివేదిక అందించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గుమ్మనురు జయరాం, పార్థసారథి, ఎమ్మెల్సీ బి టి నాయుడులు మంగళవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబరులో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనుకపడ్డారని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా తమ న్యాయమైన సమస్యకు పరిష్కారం లభించలేదని తెలియచేశారు. ఎన్డీయే కూటమి బలపర్చుతున్న ప్రభుత్వమే కేంద్రంలోనూ అధికారంలో ఉన్నందున మీ మీదే సామాజికవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చంద్రబాబుకు వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఈ అంశంపై రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీ.లుగా గుర్తించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని నియమించారని వివరించారు. సదరు కమిటీ సిఫార్సు మేరకు మీ ఆధ్వర్యంలో 2017లో కేంద్రానికి సానుకూల నివేదిక పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నివేదికలో ప్రత్యేకంగా ఆరు అంశాలపై మాత్రం వివరణ కోరుతూ కేంద్ర జనగణన విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాష్ట్రానికి లేఖ పంపారని పేర్కొన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కావాలనే ఈ అంశాన్ని వివాదంలోకి లాగి విభజన రాజకీయాల చిచ్చు రేపిందని తెలిపారు. కేవలం రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకులనే ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదించడంతో ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశారన్నారు.

ఆంధ్రకు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించారన్నారు. బంధుత్వాలు, ఆచారాలతో పాటు సామాజికంగా, ఆర్థికంగా ఒకే విధమైన ప్రమాణాలతో జీవిస్తున్న వారిని ఆ రాష్ట్రం ఎస్టీలుగా గుర్తించగా, మన రాష్ట్రంలో మాత్రం సమస్య పరిష్కారంకాలేదని తెలిపారు.

గతంలో ఇలాంటి అనేక వివాదాలు తలెత్తినప్పటికి 2017లో ముఖ్యమంత్రి గా మీరు అందరికి న్యాయం జరగాలని లక్ష్యంతో ఎస్టీల్లో చేర్చాలనే రాష్ట్ర కేబినెట్ ద్వారా సిఫార్సు చేయించారని గుర్తు చేశారు. అదే అభిప్రాయానికి మన ప్రభుత్వం కట్టుబడిందనే విషయాన్ని గుర్తుచేస్తూ మరో సారి పునరుద్ధరణ నివేదిక కేంద్రానికి పంపాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు మీపై పెట్టుకొన్న నమ్మకాన్ని, విశ్వాసానికి సానుకూల స్పందన ఆశిస్తున్నామని విజ్ఞప్తి చేశారు. కేంద్రం కోరిన ఆరు అంశాలపై త్వరగా సమగ్ర సానుకూల నివేదిక పంపాలని కోరారు. అలాగే ప్రస్తుతం కేంద్రంలో కూటమి ప్రభుత్వంలో మీకున్న పలుకుబడితో తమ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

## "మీ మాట ముఖ్యం" అనే కార్యక్రమంతో ప్రజల ముందుకు ఏఎస్పీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి మీ మాట ముఖ్యం అనే కార్యక్రమం నికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమక్షంలో మంగళవారం వివరాలు వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ న్యాయం జరగని వారు ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా 10 రోజులపాటు ప్రజల ముందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు.మొదటగా యాడికి మార్చి 21, 22, పెద్దపప్పూరు 24,25, పెద్దవడుగూరు 26,27,తాడిపత్రి రూరల్ 28,29, తాడిపత్రి టౌన్ 2,3 వ తేదీలలో అందుబాటులో ఉంటానని ప్రజల తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎవరి ప్రమేయం అవసరం లేకుండా ప్రత్యక్షంగా కలవచ్చని ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఉత్సాహంగా పలు పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### టగ్ ఆఫ్ వార్, క్రికెట్, షటిల్ ఆడిన ఎమ్మెల్యే

### స్టూడెంట్ లైఫ్ గుర్తుకొచ్చిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రిడా పోటీల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉత్సాహంగా పాల్గొన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం ప్రజా ప్రతినిధులకు ఈ పోటీలు నిర్వహించారు. టగ్ ఆఫ్ వార్, క్రికెట్, షటిల్ పోటీల్లో ఎమ్మెల్యే చురుగ్గా పాల్గొన్నారు. క్రికెట్ లో ఎమ్మెల్యే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. షటిల్ లో కూడా ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొన్నప్పుడు తన స్టూడెంట్ లైఫ్ గుర్తుకొచ్చిందన్నారు. ప్రజా జీవితంలో తాము నిత్యం బిజీగా గడుపుతుంటామని.. అయితే ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఎమ్మెల్యేలంతా తమ విద్యార్థి దశను గుర్తు చేసుకుంటూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులకు ఇలా క్రీడ పోటీలు నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.






# పేరులోనే సూపర్.. సమస్యలు విలయతాండవం

### ● పనిచేయని లిఫ్ట్ ● అవస్థలు పడుతున్న రోగులు

### ● పట్టించుకోని అధికార యంత్రాంగం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సమస్యలు విలయతాండవం ఆడుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడంతో అక్కడ సమస్యలు పెద్ద ఎత్తున తాండవం చేస్తున్నాయి. కనీసం లిఫ్ట్ కూడా పనిచేయక రోగుల అవస్థలు రోజురోజుకు వర్ణనాతీతంగా మారాయి. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిత్యం రెండు వందల నుంచి 400 వరకు ఓపి సేవలు అందుబాటులో ఉంటున్నాయి. 5 ఫ్లోర్ల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కనీసం ఒక్కటంటే ఒక్కటే లిఫ్ట్ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రోగుల తాకిడి వారి సహాయకుల తాకిడి అధికంగా ఉంటుంది. ఇంచుమించుగా 500 పైచిలుకు ప్రజలు నిత్యం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వస్తుంటారు. వారికోసం కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు.

#### పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దౌర్భాగ్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నగర శివారు ప్రాంతంలో ఉండడంతో పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం చుట్టపు చూపుగా మాత్రమే అక్కడికి వస్తున్నారు. ఇటీవల పర్యవేక్షించేందుకు వచ్చిన ఉన్నతాధికారులకు వైద్యుల అలసత్వం కొట్టొచ్చినట్లు కనపడింది. 9 గంటలకు విధులకు హాజరవ్వాల్సిన వైద్యులు 10:30 గంటలు దాటిన విధులకు రావడం లేదంటూ తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారి సమక్షంలోనే ఆలస్యంతో వచ్చిన వైద్యులు చేసేది లేక వారితో సమయపాలన పాటించాలని చెప్పి వెళ్లిపో యారు. ఐదు ఫ్లోర్లో ఎక్కి దిగి రావాలంటే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

#### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నప్పటికీ వాటికి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేసిన వారు వాటి గురించి పట్టించుకోవడం లేదంటూ ఉద్యోగులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. చెప్పిన వారు వినకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి నిర్లక్ష్యం కారణంగా రోగులు పడుతున్న అవస్థలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అక్కడి సిబ్బంది ఉద్యోగులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. చెప్పిన వినడం లేదంటూ వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని వాటిని మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.





## షటిల్‌లో విజేతగా నిలిచిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి జట్టు

## దగ్గుపాటి ప్రసాద్ వర్సెస్ నాదెండ్ల మనోహర్ మధ్య షటిల్ పోటీలు

### మంచి షాట్స్ తో ఆకట్టుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన షటిల్ పోటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జట్టు విజయం సాధించింది. టిడిపి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, వెనిగళ్ళ రాము ఒక జట్టుగా, జనసేన ఎమ్మెల్యేలు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, బొమ్మిడి నాయకర్లు ఒక జట్టుగా షటిల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి మంచి షాట్స్ తో ఆకట్టుకున్నారు. జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం సాధించింది. ఎంతో స్నేహపూర్వకంగా జరిగిన ఈ పోటీలు తమకు ప్రత్యేక అనుభూతిని నింపాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.









# హలీం.. హలీం..

### రంజాన్ మాసంలో ప్రత్యేక వంటకం

### ఉపవాస దీక్షలు చేసే వారికి ప్రత్యేక ఆకర్షణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం ఉపవాస దీక్షలే కాదు ముస్లింలకు అత్యంత రుచికరమైన వంటకాలు ఈ మాసంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. వీటిలో భాగంగా ప్రతి ఏటా అనంతపురం నగరంలో హలీం కేంద్రాలు పెరుగుతూ ఉన్నాయి. ప్రధానంగా ప్రత్యేకమైన వంటకం కావడంతో దీనిని భుజించే వారి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ ఉంది. జిల్లాలో ఇతర ప్రాంతాలలో కంటే అనంతపురం నగరంలో వీటి భోజన ప్రియుల సంఖ్య అధికంగా ఉంటుంది. రంజాన్ మాసంలో మాత్రమే లభించే ప్రత్యేక వంటకం కావడంతో దీనిని భుజించేందుకు కూడా కుల మతాలకు అతీతంగా దీని అభిమానులు ఉన్నారు.

#### పోషకాల ఘని హలీం...

ప్రధానంగా ఇందులో మాంసం తో పాటుగా పప్పు దినుసులను ఘాటు కలిగిన మసాలాల మిశ్రమంతో ఎంతో ఉన్నతమైన వంటకంగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉంది.. ఇందులో భాగంగానే అత్యంత పోషకాలు కలిగిన వంటకం అనే పేరుతో దీనిని భుజించేందుకు అభిమానులు ఎగబడుతుంటారు. సాధారణంగా ఉండే వంటకాలలో కంటే ఇది ఒక ప్రత్యేకమైన వంటకం కావడంతో దీనిని అధిక సంఖ్యలో భుజించేందుకు ఇష్టపడతారు. దీని రుచి ఎంతో సువాసనతో ఆకర్షణగా చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది. దీంతో దీనిని చిన్న పెద్ద తేడా లేకుండా ఎక్కువ శాతం భుజిస్తారు. దీనికి తోడు ఒక హలీం సేవించడం ద్వారా ఎక్కువ శాతం పోషకాలు కలిగి ఉంటుంది కాబట్టి ఎక్కువ సమయం అరుగుదలకు తీసుకుంటుంది. దీంతో చిన్న పెద్ద తేడా లేకుండా దీనిని భుజిస్తారు.

#### చికెన్, మటన్ హలీం

హలీంలలో రెండు ప్రత్యేకతలతో దీనిని ఏర్పాటు చేస్తారు. చికెన్ టేస్టులో ఒక విధంగా మటన్ హలీం టేస్ట్ మరో విధంగా ఉంటుంది. దేని వెరైటీ దానికే దేని ప్రత్యేకత దానికే సొంతం అవుతుంది.







## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై 28న చలో ఢిల్లీ

### – ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 28న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె రాజారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఏపీ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంక్షేమ బోర్డుకు నిధులు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో సంక్షేమ బోర్డు నిర్వీర్యం అయ్యింది తిరిగి పునరుద్దించాలని, నిధులు మంజూరు చేయాలని,పెండింగ్లో ఉన్న క్లైమ్ లు పరిష్కరించాలని, పెన్షన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమం కు చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్ గౌడ్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఈ రామాంజనేయులు, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు,నగర అధ్యక్షులు జి.చిరంజీవి జిల్లా ఉపాధ్యక్షులు గోగుల శివ శంకరయ్య, లక్ష్మన్న, అక్బర్ పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షల సిబ్బంది పారితోషికం పెంచండి

### – ప్రభుత్వానికి స్కూల్ టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

మడకశిర మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు నిర్వహణలో ఉన్న సిబ్బంది( ఇన్విజిలేటర్ల ) పారితోషికం పెంచాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) జిల్లా అధ్యక్షుడు డి. మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి . జయ క్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,. నవోదయ, గురుకుల ప్రవేశ పరీక్షల రెమ్యునరేషన్ రెండు వందల వరకు ఇస్తున్నారు కాని పదవ తరగతి పరీక్షా విధులకు మాత్రం చాలా సంవత్సరాల నుండిచాలా తక్కువ మొత్తం చెల్లిస్తున్నారన్నారు. అందువలన ప్రభుత్వం రెమ్యూనరేషన్ పెంచవలసిన అవసరం ఉందని వారు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రభుత్వం కేటాయించిన విధంగా పదవ తరగతి పరీక్షలకు బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు. దూరంతో సంబంధం లేకుండా ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కారు కస్టోడియన్లు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ రెమ్యునరేషన్ పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు మాజీ సర్పంచ్ బిజెపిలో చేరిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీలోకి మాజీ సర్పంచ్ ఏలుకుంట్ల తిరువీధుల లక్ష్మీనారాయణ పార్టీలోకి చేరుతున్నట్లు బిజెపి రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర( సాకే చంద్ర శేఖర్) ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు ఎన్డీఏ కార్యాలయం నందు ధర్మవరం రూరల్ ఏలుకుంట్ల గ్రామానికి సంబందించి తిరువీధుల లక్ష్మీనారాయణ (మాజీ సర్పంచ్) వారి యొక్క అనుచర వర్గం ఆంధ్ర రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రులు వై సత్య కుమార్ యాదవ్ అభివృద్ధి నచ్చి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ కగ్గోలు హరీష్ బాబు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి చేరుతున్నారు. కావున అందుబాటులో ఉన్న నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

## మా మధ్య మనస్పర్థలు లేవు..

### – కలిసిపోయిన వకీల్ పెద్దన్న కుటుంబం

### – పెద్ద నాన్నకు క్షమాపణ చెప్పిన బోయపాటి హేమంత్, అనురాధ

అనంతపురం, మార్చి 18 మేజర్ న్యూస్ : తమ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, ఆవేశంతో తానే తమ పెద్దనాన్న వకీలు రాజశేఖర్ పై దురుసుగా మాట్లాడినానని వకీలు పెద్దన్న మనవడు బోయపాటి హేమంత్, అనురాధ అన్నారు. తమకు అన్యాయం జరుగుతుందేమోనన్న భావనతోనే మీడియా వారికి లేనిపోనివి చెప్పామని , ప్రస్తుతం ఆ మాటలు వెనక్కి తీసుకుంటున్నామని, తమ రెండు కుటుంబాలు ఒకటిగా ప్రస్తుతం కలిసిపోయాయని ఎలాంటి ఆస్తి తగాదాలు లేవని, తమ పెద్దనాన్న రాజశేఖర్ అంటే తమకు ఎంతో గౌరవం అని, సమాజంలో ఆయనకున్న మంచి పేరు ను మరో పది కాలాలు నిలిచి ఉండేందుకు తమ వంతు ఆయనకు అండగా ఉంటామని, ఆయన మాటే విధంగా ముందుకు సాగుతామని, తమ ఎదుగుదలకు ఆయన ఆశీర్వాదం ఉంటుందని ఆశిస్తున్నామని వకీలు పెద్దన్న మనవడు బోయపాటి హేమంత్, అనురాధ మీడియాకు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నెరవేరిన బేడ బుడగ జంగాల కల

### – ఎస్సీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం

### – అనంతలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులతో కలిసి బేడ బుడగల జంగాల కులస్తుల సంబరాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బేడ బుడగజంగాల కులస్తులను ఎస్సీ జాబితాలోకి తిరిగి చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ కేబినెట్ తీర్మానం చేయడం పై బేడ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు శిరిశాల అంజి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులతో కలిసి మంగళవారం నగరంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తల కు స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి , ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈనెల 17న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎస్సీలలో సామాజిక అసమానతలను తొలగించడానికి ఎస్సీ వర్గీకరణ చేస్తున్న సిఎం నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం కొనసాగించిన ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను అభినందిస్తున్నామని తెలిపారు. గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బేడ బుడగ జంగాల కులస్తులను ఎస్సీ జాబితా నుంచి తొలగించడం వల్ల వారి జీవితాలు ఆగమ్య గోచరంగా మారాయని, వారికి కనీసం కులం సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బేడ బుడగజంగాల పట్ల దయతో ఎస్సీ - ఏ జాబితాలోకి చేర్చడం ఆనందకరమన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బేడ బుడగ జంగాలను ఎస్సీ -ఏ జాబితాలో చేరుస్తూ తీర్మానించడంతోపాటు జాతీయ ఎస్సీ కమీషన్ అభిప్రాయం తీసుకోవడానికి బిల్లును ఢిల్లీకి పంపడం జరుగుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఎన్.డి.ఏ కూటమి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన బుడగ జంగాల కులస్తులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కి, మందకృష్ణ మాదిగ కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బందారు కదిరప్ప మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, బేడ బుడగ జంగాల నేత శిరిశాల అంజి, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందారు చంద్రశేఖర్, బుడగ జంగాల నేతలు శిరిశాల మల్లి, రాంబాబు, రమేష్, రమణ, దస్తగిరి, సురేష్, శీనా, ఎంఆర్పిఎస్ నేత శింగనమల ఓబులేసు పాల్గొన్నారు.

# హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులను రద్దు చేయాలి

### – జలసాధన సమితి నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగును రద్దుచేసి, కాలువ వెడల్పు చేయాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని పప్పూరు రామాచార్యుల విగ్రహం వద్ద కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జలసాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రామ్ కుమార్ మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు కాలువకు సంబంధించి మాల్యాల నుండి జీడిపల్లి వరకు 3,850 క్యూసెక్కుల సామర్థ్యం మేర కాలువ వెడల్పు చేయటానికి జీడిపల్లి నుండి 400 కిలోమీటర్ల వరకు కాలువ లైనింగ్ చేయటానికి ఎన్ డి ఏ చంద్రబాబు ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 3న తేదీన జీవో404-405 జీవో లను విడుదల చేశారని, ఈ జీవోలను అమలు చేస్తే హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఈ జీవోలను రద్దు చేసి,కాలువ వెడల్పు చేయాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళన సాగించాయన్నారు .అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా లైనింగ్ ను రద్దుచేసి కాలువ వెడల్పు చేయాలని ప్రభుత్వాన్ని కోరాయని తెలిపారు. ఇవేవీ లెక్క చేయకుండా ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వము కాలువ లైనింగ్ కు పూనుకున్నదని, గత ఐదారు సంవత్సరాల నుండి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తున్నప్పటికీ ఆశించిన ప్రయోజనం నెరవేరలేదని, కేవలం కొన్ని చెరువులు మాత్రమే నీరు ఇస్తున్నారని, ఈ సంవత్సరము 27 టీఎంసీలు రాగా అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 24 టీఎంసీలు వచ్చాయని, ఉమ్మడి జిల్లాలో 2500 చెరువులు ఉండగా 89 చెరువులకు మాత్రమే నీరు ఇచ్చారని, ప్రతి సంవత్సరము ఈ విధంగా కొన్ని చెరువులు కు మాత్రమే నీరు ఇస్తే ఆశించిన ప్రయోజనం నెరవేరదని, హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన విధంగా రాయలసీమలో ఆరు లక్ష ఎకరాలకు, ఉమ్మడి జిల్లాలో3,45,000 వేల ఎకరాలకు నీరు ఇవ్వగలిగితేనే దాని ప్రయోజనం ఉంటుందని, ఈ దశలో హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి నూరు టీఎంసీలను ఎత్తుపోసుకుని కొత్త ఆయకట్టుకు నీరు ఇస్తేనే ఉమ్మడి జిల్లాకు ప్రయోజనం ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో కాలు వెడల్పు చేయకుండా లైనింగ్ చేయటం వల్ల ప్రయోజనం లేదని, మల్యాల నుండి జీడిపల్లి వరకు కాలువను ఒక టిఎంసి సామర్థ్యానికి వెడల్పు చేయాలని, జీడిపల్లి నుంచి క్రిందకు ఆరువేల క్యూసెక్కులకు కాలువ వెడల్పు చేయాలని, మడకశిర బ్రాంచ్ కెనాల్ ను 15వేల క్యూసెక్కులకు వెడల్పు చేయాలని,ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓ పి డి ఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అడ్వకేట్ అబ్దుల్ రజాక్, ఉపేంద్ర కుమార్, జలసాధన సమితి నాయకులు అడ్వకేట్ జిసి ప్రకాష్,జయమ్మ , పట్టణ పేదల సంఘం వీర నారప్ప, రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి కిష్ట, ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, దావీదు , నాగిరెడ్డి అరుణోదయ కార్యదర్శి చంద్రప్ప, పి డి ఎస్ యూ ఉదయ, ఓపిడిర్ కమిటీ సభ్యులు ఖాజా, మున్న, రహీమ్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు వెంకటేష్, కళ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు తమకెలాంటి సంబంధం లేదు..

### – గొల్లపల్లి సీతారామయ్య వారసులు నరేంద్ర బాబు, హరిప్రసాద్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తమకు ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేదని గొల్లపల్లి సీతారామయ్య వారసులు గొల్లపల్లి నరేంద్ర బాబు, గొల్లపల్లి హరిప్రసాద్లు మీడియాకు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తమ తాతల ఆస్తి అయిన సర్వేనెంబర్ 106-1ను కొంత మంది ఆక్రమించడంతో తాము హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించామన్నారు. ఇటీవల కోర్టు ఆదేశాల ప్రకారం ఆ సర్వేనెంబర్లోని అక్రమ కట్టడాలను, నిర్మాణాలను జిల్లా యంత్రాంగం దగ్గరుండి తొలగించిందన్నారు. తమ ఆస్తి కోసం దాదాపు 40 ఏళ్ల నుంచి పోరాడామని, భూకబ్జా తప్పు, చట్టవిరుద్ధం అనడానికి ఇదొక నిదర్శన మన్నారు. తమ ఆస్తిలోని అక్రమ కట్టడాలు, నిర్మాణా లను తొలగించడానికి చట్టబద్ధమైన విధిని నిర్వహించిన కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, డీఎస్పీ, తహసిల్దార్, పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు అన్నారు.



## వైసిపి అభివృద్ధికి కృషి చేయండి

### – జిల్లా కార్యదర్శి ప్రణీత్ రెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపిని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కన్వీనర్ మండలం రవికుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసానికి ఆయన విచ్చేశారు. జిల్లా కార్యదర్శి రాక సందర్భంగా దుశ్శా లువలు, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడమే ధ్యేయంగా ముందుకు వెళ్దామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆనంద్ రెడ్డి, సోమిరెడ్డి, పో రెడ్డి వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి, రఫీ, హైటెక్ రమణ, ఆదిమూర్తి, ఆంజనేయులు, ఖాదర్ వలీ, సలీం, అక్బర్, రామాంజులు నాయక్, బషీర్, బాలు నాయక్, రమేష్ నాయక్, బందర్ల పతి, కరీం తో పాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తీరనున్న రహదారి సమస్య ..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని వలిమి చెర్లోపల్లి, ఎస్ బ్రాహ్మణపల్లి, గాండ్ల వారి పల్లి ప్రజల దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రహదారి సమస్య తీర్చడానికి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి లో పరిశీలన చేపట్టినట్లు తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. గాండ్లవారిపల్లి , వలిమిచెర్లోపల్లి, ఎస్ బ్రాహ్మణపల్లి లను అనుసంధానం సూ సరియైన రహదారి సౌకర్యం లేకపోవ డంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి గ్రామస్తులు తేవడం జరిగిందన్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్య పరిష్కరించడానికి తగు నివేదిక అందించాలని పరిటాల శ్రీరామ్ తెలపడంతో మంగళవారం ఆర్ అండ్ జేఈ మారుతి ప్రసాద్ తో కలిసి క్షేత్రస్థాయి లో పరిశీలన జరిపామన్నారు. రహదారి నిర్మాణానికి అవసరమైన నివేదికలను సమగ్రంగా రూపొం దించి అందించడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, రహదారుల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తోందని అందులో భాగంగా ఈ గ్రామాలకు సత్వరమే రహదారి ఏర్పాటు జరుగుతుంది అన్నారు. జాతీయ రహదారికి సమీపానగల వలిమి చెర్లోపల్లి నుండి బ్రాహ్మణపల్లి మీదుగా ముదిగుబ్బ, దొరిగల్లు రహదారికి అనుసంధానిస్తూ నూతనంగా రహదారి ఏర్పాటు చేసిన అనంతపురం వైపు నుండి కడప పులివెందుల కు వెళ్లే వాహనదారులకు వ్యయ ప్రయాసలు తగ్గుతాయన్నారు. గాండ్లవారిపల్లి నుండి ఎస్ బ్రాహ్మణపల్లికి రహదారి ఏర్పాటు చేసిన, సంకేపల్లి, వలిమిచెర్లోపల్లి, గాండ్లవారిపల్లి ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న రహదారి సమస్య త్వరలోనే తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నరుల సేవ ద్వారానే నారాయణ సేవ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : లిప్రతి మనిషి లోను భగవంతుడు ఉంటాడని అటువంటి నరులకు ఆకలి తీర్చి సేవ చేయడమే నిజమైన నారాయణ సేవ అని డా.రఘునాథ్ అన్నారు. ఈ దినం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శ్రీ వ్యాసరాయలు శ్రీ వాదిరాజులు,శ్రీ సుయతీంద్రుల ఆరాధనా సందర్భంగా వారి భక్త బృందం ఆర్థిక సాయంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రఘునాథ్ మాట్లాడుతూ అన్ని జన్మలలో మానవ జన్మ మహెూన్నతమైనది అని అటువంటి జన్మ ను ప్రతి ఒక్కరు సార్థకత చేసుకోవాలని సేవ తోనే జీవితానికి పరిపూర్ణత సార్థకత ఏర్పడుతుందని మోక్షానికి సులువైన మార్గం సేవఅని తెలిపారు. గత 16 సంవత్సరాలుగా ప్రతి నిత్యం వందలాది మందికి ఆకలి తీరుస్తూ మహా ప్రస్థాన సేవ ద్వార ఎంతో మందికి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్న సాయి ట్రస్ట్ సేవలు అమోఘం అని వారు అన్నారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లుడుతూ స్వామి వారి ఆరాధనా ను పురస్కరించుకొని వివిధ రకాల పిండి వంటలతో సాత్విక ఆహారాన్ని దాదాపు 300 మందికి అన్న ప్రసాదాన్ని అందించే అవకాశం కలిపించిన రాఘవేంద్ర స్వామి భక్త బృందానికి సాయి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సుధీంద్ర నాథ్,హనుమేష్, చైతన్యం వెల్ఫేర్ సొసైటీ అరుణ్ కుమార్,డా.నందిని, నారాయణ నాయక్, తదితరలు పాల్గొన్నారు.

# 20న విద్యుత్ సరఫరాలో అంతరాయం

### పట్టణవాసులు సహకరించాలి –విద్యుత్ శాఖ డిఈ



కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం ఈనెల 20వ తేదీన జరగనుండగా.. పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డి ఈ మోషేస్, విద్యుత్ శాఖ ఏఈలు ఇంజనీర్లు తెలిపారు. వారు మాట్లాడుతూ బ్రహ్మ రథోత్సవం సందర్భంగా 20వ తేదీన ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పట్టణం లోని తిరు వీధులు, పూల బజార్, అయ్యప్ప స్వామి టెంపుల్, వాసవి మాత ఆలయం, ఆలం ఖాన్ మజీద్, ఓల్డ్ ఎస్బిఐ వీధి, ఎక్బాల్ రోడ్, చౌక్, జౌకు పాలెం, నల్లగుట్ట వీధి, సున్నపు గుట్ట తండాలు, మారుతి నగర్ ఏరియా ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు విద్యుత్ తో అవసరమైన పనులు ఉంటే గురువారం ఉదయం 6 గంటల లోపు పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ సహకరించాలని ఏ ఈ గౌరీ శంకర్ తెలిపారు.

## మాతాశిశు మరణాలు అరికట్టాలి : డియంహెచ్ఓ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన ఫిబ్రవరి మాసంలో జిల్లాలో జరిగిన మాతృ శిశు మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ , సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశు మరణాలు నివారించాలని , ముక్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బం దులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడి యస్. ప్రాజెక్టు వారు, గర్భిణీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుం డా చూడాలని ఆదేసించారు. తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీలకు ,, తల్లి , బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడద న్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా పాల్ రవికుమార్ ,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా యుగంధర్, డా పార్వతి, డా శంకర్ నారాయణ ,యం .పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న , సిబ్బంది పాల్గొన్నారు.

## పనిభారం తగ్గించండి మహాప్రభో..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాటి నుంచి విముక్తి కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు బుక్కపట్నం మండలం ఎంపీడీవో కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యద ర్శులు మాట్లాడుతూ ఒకవైపు గ్రామపంచాయతీ విధులు నిర్వహిస్తూనే సచివాలయ సిబ్బంది చేసే పనులను కూడా మానిటరింగ్ చేస్తున్నామని దీంతో మానసికంగా ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు. ఒక పంచాయతీరాజ్ శాఖలో 13 సర్వేలు 39 రకాల యాప్ లలో అప్డేట్ చేయాల్సి ఉంటుందని, ఒక్కదానిలో సమస్య వచ్చినా పంచాయతీ కార్యదర్శిని బాధ్యున్ని చేస్తూ మెమోలు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 6 గంటలకు బయోమెట్రిక్ వేసి శానిటేషన్ పనులతో ప్రారంభమయ్యే విధులు సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో వీడియో కాన్ఫరెన్స్ వరకు ఎక్కడ కూడా తీరిక లేకుండా ఉంటుందన్నారు. సచివాలయ వ్యవస్థను సక్రమంగా నడిపేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఎందుకు సచివాలయ సిబ్బం ది సహకారమే కాకుండా ఉన్నతాధికారుల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. పని భారం తగ్గించి మా ఉద్యోగ బాధ్యతలు సక్ర మంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బుక్కపట్నం మండల పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కాలనీలలో మౌలిక సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ విమర్శించారు. మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జగనన్న కాలనీలో సిపిఎం పార్టీ బృందం పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో పేదల కోసం కట్టించిన ఇండ్లు సుమారు 3400కు పైగా ఉన్నాయని ఇందులో కొన్ని పునాదులకే పరిమితమయ్యాయని, మరికొన్ని గోడలు నిర్మాణం. మిగిలినవి పునాదుల వద్ద ఆగిపోయని, కొంతమంది సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఇళ్లను పూర్తి చేసుకుని, పట్టణంలో బాడుగలు చెల్లించుకోలేక సొంత డబ్బులతోనే జిల్లా నిర్మాణాలు పూర్తి చేసుకుని ఇళ్లలోకి చేరారని, కానీ జగనన్న కాలనీలో మాత్రం ప్రభుత్వాలు , అధికారులు కానీ పేదల పట్ల ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారని వారు తెలిపారు. ఈ కాలనీలలో రోడ్లు , మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, డ్రైనేజ్ కాలువలు, లేవని, ఇక్కడ ఉన్న పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఇళ్ళ పేరుతో ,టిడిపి ప్రభుత్వం లో టిట్కో ఇండ్లు కట్టిస్తామని పేదల కంటే కాంట్రాక్టర్లకు బాగా ఉపయోగపడిందన్నారు. చంద్రబాబు గతంలో టిట్కో ఇండ్లు కట్టించి వదిలేశారని, వైసీపీలో జగనన్న ఇండ్లు కట్టి మధ్యలోనే వదిలేశారని, సర్వం కోల్పోయింది పేద ప్రజలే అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఇళ్ల స్థలాలు పేరుతో పేదలను నిలువునా ముంచుతున్నారన్నారని, జిల్లాలోపట్టణ ప్రాంతాల్లో ట్రీట్కో ఇండ్లు పేరుతో పేద ప్రజల సొమ్ము కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలను కాజేశారన్నారని జిల్లాలో జగనన్న కాలనీ పేరుతో కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు పేదలతో ఒక్కొక్కరితో లక్షల రూపాయలు వరకు దోచుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు , గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, ఇవ్వాలని ఉన్న ఇండ్లను కూల్చే పని చేయకుండా జగనన్న కాలనీలో ఇళ్లను పూర్తి చేసి పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు జివిల్ నరసింహులు జంగాలపల్లి పెద్దన్న జెడ్పీ శ్రీనివాసులు, దిల్షాద్ లక్ష్మీనారాయణ ,పార్టీ పట్టణ కార్యదర్శి బ్యాల్ల అంజి, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు ,పార్టీ సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రత కోసం దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### – సీఐ శివ రాముడు

ముదిగుబ్బ మేజర్ న్యూస్ :ముదిగుబ్బ పట్టణంలోని ప్రతి దుకాణదారుడు తమ దుకాణం, పట్టణ రక్షణ కోసం, ప్రమాదాలు సంభవించిన పోలీసుల తక్షణ స్పందన, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, తక్షణ సాయానికి ఉపయోగపడే సీసీ కెమెరాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని మంగళవారం స్థానిక సిఐ కార్యాలయంలో దుకాణ దారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన దుకాణాలకు భద్రత పెరుగు తుందని, దుకాణదారుడు పట్టణంలో లేని సమయంలో సైతం ఏదేని ప్రమాదం సంభవించిన నేరుగా అక్కడినుండి సమాచారం తెలుసు కొని అవకాశం ఉంటుందన్నారు. అసాంఘిక కార్యక లాపాలు, ప్రమాదాలు సంభవించిన, దొంగతనాలు జరిగిన పోలీసులు తక్షణం స్పందించి వీలు కలుగుతుందన్నారు. దుకాణాలకు పట్టణానికి భద్రత కల్పించే సీసీ కెమెరాల ఆవశ్యకతను గుర్తించి ప్రతి దుకాణదారుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల న్నారు. నిర్మానుష్య సమయంలో ఏదైనా రోడ్డు ప్రమాదం సంభవించిన, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడిన, వారిని గుర్తించి శిక్షించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, తమ కొరకు ప్రజల భద్రత కొరకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని విద్యుత్ శాఖ డి ఈ శివరాం కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కార్యాలయం ముందు కొంతసేపు ధర్నా నిర్వహించి అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ రీఛార్జి మీటర్లు వస్తున్న తరుణంలో మీటర్ రీడర్స్ కి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా మీటర్ రీడర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మినిట్స్ కాపీని సియండి గారు ఇచ్చినటువంటి ఎస్క్రో అకౌంట్ ద్వారా మీటర్ రీడర్స్ కి జీతాలు ఇవ్వాలని క్రింది స్థాయి అధికారులకు లేటర్ పంపారని యస్ ఈ కాంట్రాక్టర్లలకు ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేయాలని చెప్పి సంవత్సరం అవుతున్నా ఓపెన్ చేయకుండా మీటర్ రీడర్స్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే విధంగా కొనసాగితే రాబోయే కాలంలో మీటర్ రీడర్స్ అందరూఏకమై ధర్నా కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాము . ఈ కార్యక్రమానికి అనంతపురం ఉమ్మడి జిల్లా జిల్లా కోశాధికారి బీసీ దస్తగిరి , పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు వినోద్ ,రవి ,నాగేష్ నాయక్, వేణుగోపాల్ తదితరులు మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో మైనార్టీలకు ఇఫ్తార్ విందు



హిందూపురం మేజర్ న్యూస్:– ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులకు భారీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. మంగళవారం సాయంత్రం పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు దగ్గరుండి రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్ష అనంతరం మైనార్టీ సోదరులకు విందును ఏర్పాటు చేశారు. మైనార్టీలు అంటే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఎంతో అభిమానం అన్నారు. వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుంది ఒక తెలుగుదేశం పార్టీని తెలిపారు. ఇఫ్తార్లో పెద్ద ఎత్తున మైనార్టీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, కమిషనర్ శ్రీనివాసులు, సిఐలు జనార్ధన్, కరీం భాష, పెద్ద ఎత్తున మైనార్టీలు , తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఒత్తిళ్లతో వేలంపాట రద్దు..!

### – హైడ్రామాకు వేదికగా పంచాయతీ కార్యాలయం



లేపాక్షి మేజర్ న్యూస్: చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో పాడిన వేలంను రద్దు చేసిన దుస్థితి లేపాక్షి లో చోటు చేసుకుంది. లేపాక్షి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం వారపు సంత, బస్టాండులో ఫీజులు వసూలు చేయడం కోసం పంచాయతీ అధికారులు వేలం పాట నిర్వహించారు. అందులో బస్టాండులో ఫీజులు వసూలు చేయడానికి సంబంధించి లేపాక్షి గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి అధికంగా వేలం పాడి వేలం దక్కించు కున్నారు. అయితే వేలం పాడిన 24 గంటల లోపు వేలం పాడిన మొత్తంలో 50 శాతం డిపాజిట్ చెల్లించాలని నిబంధనలో పేర్కొన్నారు. అయితే మంగళవారం ఉదయం 12 గంటలకే 50 శాతం మొత్తంను వేలం పాట దారుడు చెల్లించడానికి వెళ్లగా అధికారులు అందుబాటులో లేరు. ఈఓఆర్డి ఆనంద కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పంచాయతీ నిబంధనల మేరకు వేలం పాట రద్దు చేసి తిరిగి ఎప్పుడు వేలం నిర్వహించేది ప్రకటిస్తామని తెలిపారు. అయితే

దానికి భీష్మించి వేలం పాట దారుడు పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న సమయంలో అధికార పార్టీ నాయకులు అడ్డు తగిలి మేము అధికారంలో ఉన్నాం.. అధికారులు మా పనులు చేయాలి గాని మాకు వ్యతిరేకంగా వున్నవారికి ఎలా వేలం పాట అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితికి దారి తీసింది. యస్ఐ నరేంద్ర జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. అయితే నిభందనల మేరకు డబ్బులు పట్టించుకోవాల్సిన అధికారులు సమయాన్ని వృథా చేసి వేలం పాట రద్దు చేస్తున్నట్లు తెలిపారు. వేలం పాటదారునికి వేలం రద్దు నోటీసు ఇవ్వడానికి అధికారులు ప్రయత్నించినా వేలం పాట దారులు నిరాకరించారు. ఈ సందర్భంగా వేలం పాట దారుడు శంకర్ రెడ్డి మాట్లాడుతూ వేలం పాటలో 50 శాతం మొత్తం చెల్లించడానికి పంచాయ తీ కార్యాలయం మంగళవారం 12 గంటలకు వచ్చానని తెలిపారు. అయితే ఆ సమ యానికి పంచాయితీ సిబ్బంది తప్ప గ్రామ కార్యదర్శి అందుబాటులో లేక పోయారు. మధ్యాహ్నం 2 గంటలకు వచ్చిన కార్యదర్శి, ఈఓఆర్డిలతో డబ్బులు కట్టించుకోవాలని కోరగా.. నీ సమయం దాటిపోయిందని డబ్బులు కట్టించుకోకుండా నిరాకరించారని తెలిపారు. కొంతమంది అధికార పార్టీ నాయకు లకు తలొగ్గి నా వేలంను రద్దు చేసారని, ఈ విషయంపై కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. అక్కడికి చేరుకున్న బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహమూర్తి అధికారులతో మాట్లాడుతూ పంచాయతీ పార్కింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో దేవాలయానికి కూడా కొంత కేటాయించాలని లేదా ఈ పార్కింగ్ టెండర్లు రద్దు చేసి పంచాయతీ అధికారులు పార్కింగ్ వసూలు చేస్తే బాగుంటుందన్నారు. చట్టబద్ధంగా వేలం పాటలో దక్కించుకున్న వారికి అందజేయాలని ఇలా టెండర్ను వాయిదా వేయడం మంచి పద్ధతి కాదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు మంజూరు

### – మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను మున్సిపాలిటీ పరిధిలోని అత్యవసర మరియు ప్రధాన అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు. ఈ నిధుల ద్వారా నీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల, రహదారుల మరమ్మతులు, డ్రెయినేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే పనులను వేగవంతం చేయనున్నారు. పట్టణ ప్రజల బాగోగులు దృష్టిలో ఉంచుకొని, మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించేందుకు మంత్రి ప్రత్యేకంగా కృషి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ చేస్తున్న విశేష సేవలకు ధర్మవరం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి అధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు త్వరలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు. ధర్మవరం మున్సిపాలిటీకి మంజూరైన ఈ నిధులతో పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.

# ములకలేడులో అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏర్పాటుకు కలెక్టర్ చొరవ చూపాలి..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు సెట్టూరు మండలం ములకలేడు గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను ప్రారంభించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ములకలేడు లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితమే ములకలేడు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల మంజూరు అయినప్పటికీ, విద్యార్థులకు సరైన వసతి భవనాలులేక, మంజూరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ప్రారంభించకుండా అధికారులు కాలయాపన చేస్తూ వచ్చారని విమర్శించారు. సుమారు ఈ హాస్టల్లో 500 మంది విద్యార్థులు చదువు కునేందుకు భవనాలు అనుకూలంగా ఉన్నాయని, కొన్ని మరమ్మత్తులు కల్పించుకొని, ఈ భవనాలలో అంబేద్కర్ గురుకుల పాఠశాల నిర్వహించేందుకు అనుకూలంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెంటనే చొరవ తీసుకుని హాస్టల్ భవనాల మరమ్మతులకు నిధులు విడుదల చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపు గురుకుల పాఠశాల ప్రారంభానికి చర్యలు తీసుకొని ఎస్సీ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి , ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు నిర్మెట్లఎల్లన్న , ఎమ్ఎస్ఎఫ్ నగేష్, ఎస్సీ ఎస్టీ పరివేక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, విద్యార్థి సంఘం నాయకులు పాపిరెడ్డిపల్లి పృధ్వి, తాలూకా మండలాల, నాయకులు పాల్గొన్నారు.

## జనసేనపై షర్మిల మాటలు హాస్యాస్పదం..

### – పట్టణ అధ్యక్షుడు యశ్వంత్



మడకశిర మేజర్ న్యూస్: జనసేన వైఖరి విభజించు, పాలించు అన్నట్లుగా ఉందని పిసిసి చీఫ్ వైయస్ షర్మిల మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ, జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే నైతికత కాంగ్రెస్ పార్టీ నేతలకు లేదన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో సనాతన ధర్మం గురించి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఉలిక్కి పడుతుందో అందరికీ తెలుసు అన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడితే మత పిచ్చిగా అభివర్ణించడం ఆమె రాజకీయ అపరిపక్వత కు నిదర్శనం అన్నారు. రాష్ట్రాన్ని అసంబద్ధంగా విభజించి పాలించాలని చూసిన కాంగ్రెస్ కు ఆమె రాష్ట్ర నాయకత్వం వహిస్తున్నారన్నారు. మరోసారి పవన్ కు మత రాజకీయాలు అంటగట్టాలని చూస్తే సహించేది లేదని జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ హెచ్చరించారు.

## గర్భిణిలకు అన్నదానం



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జామియా మసీద్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ లు పవిత్ర రంజాన్ మాసం ను పురస్కరించుకుని గర్భిణీలకు అన్నదానం ఏర్పాటు చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అన్నాన్ని వడ్డిస్తూ, జామీయా మసీదు ముతువల్లి మహమ్మద్, కార్యదర్శి అక్రం మాట్లాడుతు ఈ మాసంలో చేసే ప్రతి పుణ్య కార్యానికి, దాన ధర్మాలకు అల్లా కరుణిస్తాడని, అందుకే సృష్టికి మూలమైన అమ్మకు అన్నదానం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు ఓంకార్, సిహెచ్ రవీంద్ర ముస్లిం సోదరుల అన్నదానం గురించి వివరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్సర్ బాషా, వాజీద్ బాషా, మేస్త్రీ చాంద్ బాషా, టిడి బాబా, బంగారుషాపు షాషా, నునే షబ్బీర్, మాబు, వెల్డింగ్ షాపు షెక్షా, త్యాగీ, బాబాఫక్రోద్దీన్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పది వారాలుగా బిల్లుల చెల్లించకపోతే ఎలా బతకాలి?

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు పది వారాలుగా బిల్లులు ఇవ్వకపోతే కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రభుత్వాలను, అధికారులను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, మండల నాయకులు పోతులయ్య ప్రశ్నించారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను వారు పరిశీలించి కూలీలతో మాట్లాడారు.కందుకూరు గ్రామం నుండి ఉపాదిహామీ పనులకు పది వారాల నుంచి ఉపాధి హామీ పనులకు పోతున్న కూలీలకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు అందకపోతే జీవనం ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. పని చేసిన 15 రోజులలోగా బిల్లులు చెల్లించక పోతే పరిహారం పరిహారం ఇవ్వాలని చట్టం చెబుతున్న పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు,గడ్డపారలు గంపలు తాగునీరు, రవాణా చార్జీలు గడ్డపార పదునకు వంద రూపాయలు గంప కు పది రూపాయలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులకు వెళుతున్న కూలీలకు ఉగాది పండగ కు పస్తులు లేకుండా వెంటనే బిల్లులు ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్ రవిని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలతో కలిసి ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజయ్ రామలింగయ్య,లక్ష్మీదేవి, నిర్మల, వసుంధర తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ ఉదోగ్యులను క్రమబద్ధీకరణ చేసే అవకాశాలు ఉన్నాయా..?

### – ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి.మేజర్ న్యూస్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ గా పనిచేసే హిందీ ,ఫిజిక్స్ బోధించే ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమోషన్లు లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని మిగతా వారికి ప్రమోషన్లు లభించి జూనియర్ లెక్చరర్లుగా, ప్రిన్సిపల్ గా మిగతా చోట్ల పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో పనిచేసే వారికి పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళు మాత్రమే ఉందని వీరికి 62 ఏళ్ల వరకు ప్రభుత్వం పొడిగించే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు.ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు ఏమైనా ఇచ్చే అవకాశం ఉందా అని మంత్రిని అడిగారు. గత ప్రభుత్వంలో జీవో 310, 311 ,312 ద్వారా వేతనాలు ఇస్తుం డడం వల్ల సకాలంలో వారికి జీతాలు అందడం లేదని చెప్పారు. వీటికి 010 పద్దు ద్వారా వేతనాలు ఇస్తే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో సుమారు 779 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై టీచర్లుగా పనిచేస్తున్నారని, వీరిని 2008 తర్వాత ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేశారన్నారు. బీఈడీ తోపాటు అన్ని అర్హతలు ఉన్న వారినే ప్రభుత్వ నోటిఫికేషన్ తో నియామక రిజర్వేషన్ ప్రకారం ఈ పోస్టుల భర్తీ జరిగాయని ,యాక్ట్ 30 –2023 ప్రకారం వీరిని క్రమబద్ధీకరించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం ద్వారా సంబంధిత రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. ఈ పాఠశాలల్లో సుమారు 200 మంది పార్ట్ టైం టీచర్స్ పనిచేస్తున్నారని, అన్ని అర్హతలు కలిగిన వారినే ఈ పోస్టుల్లో నియమించారని వీరికి మినిమం టైం స్కేల్ ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని విధులను నిర్వర్తిస్తూ సమాన విధుల భారాన్ని మోస్తున్నారని, వీరికి ప్రభుత్వం ద్వారా మినిమం టైం స్కేల్ అమలు చేసే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని కోరారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇస్తూ, ఈ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ కు 010 పద్దు ద్వారా వేతనాలు ఇచ్చే అంశాన్ని ఆర్థిక శాఖ ఆమోదానికి పంపితే అక్కడ తిరస్కరణకు గురైందన్నారు. ఈ అంశంపై మరోసారి ప్రభుత్వం పరిశీలన చేస్తామన్నారు .కాంట్రాక్టు టీచర్ పోస్టుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వ పాలసీ మేరకు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మంత్రి వెల్లడించారు. మరి కొన్ని పోస్టులను ఈ డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా సంబంధిత పోస్టులను భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇచ్చారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం...

### – ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, సిరాజుద్దీన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించారు. సమావేశం లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు, ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... 12వ పిఆర్సి జూలై 1 2023 నుండి అమలు కావాల్సి ఉన్నప్పటికీ నేటికీ కూడా కమిషన్ నియామకముగాని మధ్యంతర భృతి ప్రకటన గాని ఏమి జరగలేదని దాదాపు 25 వేల కోట్ల బకాయిలు అలాగే ఉన్నాయని కావున సత్వరమే 12వ పిఆర్సి కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర మృతిని తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వం ఏర్పడి దాదాపు 10 నెలలు కావస్తున్నప్పటికీ జీతాలు ఒకటి తప్పితే ఒక్క అడుగు కూడా ముందుకి పోవడం లేదని ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతగానో శ్రమిస్తున్నారని అయినప్పటికీ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులను ఏమాత్రం పట్టించుకోకుండా వారి సమస్యల పరిష్కారం మీద ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంబిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉన్న ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులు, గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వలన పేరుకుపోయిన అంశాలు, 25 వేల కోట్లు బకాయిలు, తదితరమైన వాటిని దృష్టిలో పెట్టుకొని ఇంతవరకు ఉద్యోగ సంఘాలు కూడా నూతన ప్రభుత్వానికి తగినంత సమయమివ్వాలని సంయమనంతో వ్యవహరించాయని ఏపిటిఎఫ్ అభిప్రాయపడింది. కానీ 9 నెలలు పూర్తయినా.. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల అంశాల మీద దృష్టి కనీస దృష్టి సారించక



పోవడం ఉద్యోగ, ఉపాధ్యాయలలో తీవ్ర అసంతృప్తికి దారితీసిందని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారిం చాలని, ఉపాధ్యాయులను కూడా ప్రజలలో భాగముగా గుర్తించాలని, వారి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కే వన్నప్ప జిల్లా నాయకులు తిప్పేస్వామి లక్ష్మీనారాయణ రామమూర్తి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

**పిఆర్సి కమిటీ చైర్మన్ ను నియమించాలి..**

వేతన సవరణ గడువు 1జూలై 2023 నుంచి మొదలు కాగా గత ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించారని, కానీ వేతన సవరణ కమిటీ చైర్మన్ గత సంవత్సరం రాజీనామా చేసినప్పటికీ, గడువు ముగిసి 2 సంవత్సరాలు కావస్తున్నా.. ఇంతవరకు పిఆర్సి కమిటీ చైర్మన్ ను నియమించకపోవడం ఎంత వరకు సమంజసమని, వెంటనే పి ఆర్ సి కమిటీ చైర్మన్ నియామకం తక్షణం జరగాలని తెలిపారు. ఈలోగా ఐ ఆర్ 30 శాతం ప్రకటించాలని, 2023 జులై 1వ తేదీ నుంచే అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టాలి...

### – ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అనంతపురం నగరంలో జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలకు 29 శాతం నుంచి 42 శాతానికి అన్ని రంగాలలో రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ, శాసన మండలి లో బీసీ బిల్లు పెట్టి వాటిని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. ఏపీలో కూడా ఎన్డీఏ కూటమి అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆ బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును చట్టబద్రత, క్యాబినెట్ లో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఇది అంశం పైన త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి బీసీ రిజర్వేషన్ల పైన, సమస్యల పైన, బీసీ ఉద్యోగుల పైన జరుగుతున్నటువంటి దాడులను విన్నవిస్తామని, బీసీ బిల్లు పెడితే చంద్రబాబు నాయుడుకి జీవితాంతం బీసీలు రుణపడి ఉంటామని అమర్ యాదవ్ తెలిపారు. సమావేశంలో బుల్లే నరేష్, పవన్, అభిరామ్, ఈశ్వరయ్య, భరత్ పాల్గొన్నారు.





## వైకాపా నాయకుడు మృతి

### – నివాళులర్పించిన మండల కన్వీనర్

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ చెందిన వైకాపా నాయకులు బాబు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ అశోక్ రెడ్డి తో పాటు పలువురు వైకాపా నాయకులు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైకాపా నియోజకవర్గ ఇంచార్జ్ మక్బూల్ ఆదేశాల మేరకు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. చెన్నూరు బాబు వైఎస్సార్సీపీకి చేసిన సేవలు పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు, అశోక్ వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మి నారాయణమ్మ, మాజీ సర్పంచ్ పూల నిర్మల, పూల శంకర, మాజీ అగ్రీ బోర్డు చైర్మన్ కొండ మల్లికార్జున,రెడ్డి పీరా కొండకమర్ల ముస్తఫా, గౌస్ పీర్ , మురళీ యాదవ్, జాఫ్రుల్ల, అబ్దుల్ రసూల్, సద్దాం దస్తగిరి, ఎంపీటీసీ హిమ ధర్ రెడ్డి, మాజీ బీసీ కన్వీనర్ మోహన, లక్ష్మీపతి, గోరంట్ల కుళ్ళయప్ప, తాహెర్, వెంకటరమణ, అమీర్ బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఫోటో సేషన్ నా జీవితంలో ఓ మైలురాయిగా నిలిచిపోతుంది..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు అప్పగించి నన్ను తొలి మహిళా ఎమ్మెల్యే గా గెలిపించిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు ,కృతజ్ఞతలు. పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులందరికీ తమ జీవితంలో ఎప్పటికీ మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసన సభ్యులతో నిర్వహించిన ఫోటో సేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఫోటో సేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. చిన్న వయసులోనే పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు నాకు అత్యంత పెద్ద బాధ్యత అప్పగించారు. మామ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో పల్లె కుటుంబంపై మరో సారి అత్యంత నమ్మకం ఉంచి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు వారికి పల్లె కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు . ముఖ్యంగా ఈ బడ్జెట్ సమావేశాలు నాకు ఎంతో మంచి అనుభవాన్ని ఇచ్చాయి. ఎంతో మంచి వాతావరణంలో ఈ సమావేశాలు నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కి ప్రత్యేక ధన్యవాదాలు.అంతే కాకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా మాలాంటి తొలి ఎమ్మెల్యేలకు ఇది ఒక మంచి పరిష్కార వేదిక అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రశాంతంగా జరిగాయి అంటే ముందుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నాయకత్వంలో కూటమి



మంత్రులు , ఎమ్మెల్యేలు ఎంతో చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా వీరందరి కృషితో సాధ్యమైందని అందుకు ప్రతి ఒక్కరికి నా నియోజకవర్గ ప్రజల తరఫున ,నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అసెంబ్లీ తొలిరోజు వైసిపి శాసనసభ్యులు వ్యవహరించిన తీరు మినహా ఈ సమావేశాలు ఎంతో ప్రశాంతంగా సాగాయి. మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అనేక సమస్యలను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం నాకు దక్కినందుకు నా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. మా నియోజకవర్గ సమస్యలు మాట్లాడేందుకు నాకు అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని, నాకు ఈ వేదిక ద్వారా నా నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా అసెంబ్లిలో మంచి అవకాశం ఇచ్చిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారికి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో శాసనసభ్యులకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు ఎమ్మెల్యేల బృందం విజయం సాధించారు.

# ఆటో టైరు పేలి పల్టీలు...

### – 15 మందికి గాయాలు.. అయిదుగురి పరిస్థితి విషమం...





తాడిపత్రి/అనంతపురం మేజర్ న్యూస్ : పొట్టకూటికోసం కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తుండగాప్రమాదవశాత్తు ఆటో టైరు పగిలి బోల్తా పడింది. ఈ ఘటన తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. పట్టణంలోని భగత్ సింగ్ నగర్, శ్రీనివాసపురం కు చెందిన 15 మంది కూలీలు కొలిమిగుండ్ల మండల పరిధిలోని పేరుసోమల కు కూలీ పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే వారిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుత్రికి తరలించారు . ప్రమాద ఘటన స్థలానికి రూరల్ పోలీసులు చేరుకుని పరిశీలిస్తున్నారు.





### నా మాటలు కఠినంగా ఉంటాయి....

**– ప్రమాదంలో ప్రాణాలు పోతే బాధ్యత ఎవరు..?**

**– ప్రమాద బాధితులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ జెసి**

నా మాటలు కఠినంగా ఉంటాయి కానీ ప్రమాదంలో ప్రాణాలు పోతే బాధ్యత ఎవరు అని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆటో ప్రమాదంలో గాయపడ్డ కూలీలను ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. వైద్యులను పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అవసరం అయితే వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి అనంతపురం ప్రభుత్వాసుపత్రి తరలించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను అనేకసార్లు ఆటో ప్రయాణాలపై జాగ్రత్తలు మొరపెట్టుకున్న పాటించడమే లేదన్నారు. ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం వదిలి వ్యవహరించాలని హెచ్చరించారు.

